


# విజయభాను




విశాఖపట్నం, శుక్రవారం 07-06-2019 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 232 పేజీలు : 8 వెల : 1 రూపాయి

బ్యాంకు ఖాతాదారులకు శుభవార్త

## వడ్డీరేట్లు తగ్గాయ్..

- రెపో రేటుపై పావు శాతం కోత
- గృహ, వాహన రుణాలపై తగ్గనున్న వడ్డీ
- డిజిటల్ లావాదేవీలపై ఛార్జీల రద్దు
- బ్యాంకింగ్ షేర్లు కుదేలు
- ద్రవ్యోల్బణం తగ్గుముఖంతో ఈ నిర్ణయం



ముంబయి: విశ్లేషకుల అంచనాలను నిజం చేస్తూ కీలక వడ్డీ రేట్లను తగ్గించింది భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బిఐ). ఈ ఆర్థిక సంవత్సరం రెండో ద్వైమాసిక పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బిఐ తరువాయి 2లో..

### మోదీకి స్వాగతం పలకనున్న సీఎం జగన్

హైదరాబాద్ : ఈ నెల 9వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తిరుమలకు రానున్నారు. ఈ నేపథ్యంలో మోదీకి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్వాగతం పలకనున్నారు. మోదీతో పాటు జగన్ కూడా తిరుమలకు వెళ్లనున్నారు. తిరుమలకు మోదీ రాక నేపథ్యంలో టీటీడీ అధికారులు, పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మోదీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జగన్ హాజరు కాలేదు. లోక్‌సభ ఎన్నికల ఫలితాల అనంతరం మోదీతో జగన్ భేటీ అయి పలు అంశాలపై చర్చించిన సంగతి తెలిసిందే. ఇక జూన్ 15వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ తరువాయి 2లో..

అన్నదాత సుఖీభవ రద్దు.. దానిస్థానే అక్టోబర్ 15 నుంచి

# రైతు భరోసా

- వ్యవసాయం, అనుబంధ రంగాల అధికారులతో సమీక్ష
- మార్కెట్ స్థిరీకరణకు బడ్జెట్‌లో నిధుల కేటాయింపు
- నకిలీ విత్తనాల చెలామణిపై ఆగ్రహం
- అక్రమాలు జరిగితే జైలు శిక్ష తప్పదు
- ఏపీ సీఎం జగన్



అమరావతి: అక్టోబరు 15నుంచి రైతులకు రూ.12,500 ఇచ్చే రైతు భరోసా కార్యక్రమం ప్రారంభిస్తామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ తెలిపారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన అన్నదాత సుఖీభవ పథకం రద్దు చేస్తున్నట్లు వెల్లడించారు. వ్యవసాయం, తరువాయి 2లో..



## 13 నుంచి ఆర్టీసీ సమ్మె

- వెనక్కి తగ్గేదిలేదు
- తేల్చిచెప్పిన ఏపీ ఆర్టీసీ కార్మిక సంఘాలు
- యాజమాన్యంతో చర్చలు విఫలం
- ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకోవాలి..
- నిధులను బడ్జెట్‌లో పెట్టాలి
- కార్మిక సంఘాల ఐకాస నేత దామోదర్

అమరావతి: తమ డిమాండ్ల పరిష్కారం కోసం ఏపీ ఆర్టీసీ కార్మిక సంఘాలు యాజమాన్యంతో జరిపిన చర్చలు విఫలమయ్యాయి. తాము ప్రతిపాదించిన 26 డిమాండ్లు పరిష్కరించాలని ఆ సంఘాలు డిమాండ్ చేశాయి. ఆర్టీసీ యాజమాన్యంతో సమావేశం అనంతరం కార్మిక సంఘాల ఐకాస నేత దామోదర్ మీడియాతో మాట్లాడారు. ఆర్టీసీ ఎండీ అందుబాటులో లేరని అధికారులు చెబుతున్నారని, యాజమాన్యం కుట్రలను అడ్డుకుంటామని చెప్పారు. గడువు కావాలని యాజమాన్యం కోరిందని.. అయితే ఇప్పటికే సమ్మె తేదీని ప్రకటించినందున ఈ విషయంలో వెనక్కి తగ్గేది లేదని ఆయన స్పష్టం చేశారు. సిబ్బందిని తగ్గించే చర్యలు మానుకోవాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కోరామని.. అదనపు సమయం పనిచేయబోమని కచ్చితంగా చెప్పామని తెలిపారు. తమ 26 డిమాండ్లలో కేవలం రెండు మాత్రమే ప్రభుత్వం పరిధిలోనివని, మిగతావన్నీ యాజమాన్యం పరిష్కరించాల్సి ఉన్నా.. చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదని తరువాయి 2లో..

### ఎమ్మెల్యేగా గెలిచాను

#### ఎమ్మెల్సీకి రాజీనామా చేస్తున్నా

అమరావతి : శాసనమండలి సభ్యత్వానికి వైఎస్సార్‌సీపీ నేత కోలగట్ల వీరభద్రస్వామి రాజీనామా చేశారు. విజయనగరం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలవడంతో తన ఎమ్మెల్సీ పదవికి తరువాయి 2లో..



### కంప్యూటింగ్ స్థాయి మెరుగుపరచండి

- సమాచార భద్రత కోసం సైబర్ వినియోగం తప్పనిసరి
- కృత్రిమ మేధస్సుతో క్లిష్టమైన సమస్యలకు పరిష్కారం
- ప్రపంచానికి భారతదేశం దిశానిర్దేశం చేసే స్థాయికి ఎదగాలి
- ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు యువతకు పిలుపు




హైదరాబాద్: సమాచార భద్రత కోసం విస్తృతమైన ఆలోచనలు మరియు వినూత్న ఆవిష్కరణల కోసం ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు పిలుపునిచ్చారు. ప్రస్తుతం వేగంగా అభివృద్ధి చెందుతున్న శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం నేపథ్యంలో సైబర్ భద్రత తప్పనిసరి అంశంగా మారిందని తెలిపారు. హైదరాబాద్‌లోని సి.ఆర్.రావ్‌అడ్వాన్స్ డ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మ్యాథమేటిక్స్ స్టాటిస్టిక్స్ అండ్ కంప్యూటర్ సైన్స్ నిర్వహించిన న్యూ పారాడమ్స్ ఇని ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ సెమినార్ ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పెరుగుదలపై ఆందోళన వ్యక్తం చేసిన ఉపరాష్ట్రపతి ప్రస్తుతం సాంకేతిక అభివృద్ధి ప్రపంచంలోసైబర్ సెక్యూరిటీ కీలకంగా మారిందని అభిప్రాయపడ్డారు.

ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఉపయోగంలో ఉన్న వాటిలో 8.4 బిలియన్ల తరువాయి 7లో..

యానాం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా



వార్త 8వ పేజీలో..

### తెరాసలో సీఎల్పీ విలీనం

- పోచారంను కలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- కాంగ్రెస్‌కు ప్రతిపక్ష హోదా హుళక్కే

హైదరాబాద్: తెరాసలో సీఎల్పీ విలీనం సంపూర్ణమైంది. 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు తెరాస శాసనసభాపక్షంలో విలీనం ప్రక్రియ పూర్తయినట్టు శాసనసభ సచివాలయం నోటిఫికేషన్ జారీచేసింది. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచార్యులు బులెటెన్ విడుదల చేశారు. గురువారం మధ్యాహ్నం 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభాపతిని కలిసి సీఎల్పీని తెరాసలో విలీనం చేయాలని విజ్ఞప్తిచేశారు. మహేశ్వరం నుంచి సబితా ఇంద్రారెడ్డి, ఎల్లారెడ్డి నుంచి జాజుల సురేందర్, పినపాక నుంచి రేగ కాంతారావు, పాలేరు నుంచి కందాల ఉపేందర్ రెడ్డి, ఇల్లందు నుంచి హరిప్రియ, కొత్తగూడెం నుంచి వనమా వెంకటేశ్వర రావు, నకిరేకల్ నుంచి చిరుమర్తి లింగయ్య, ఎల్బీనగర్ నుంచి దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, ఆసిఫాబాద్ నుంచి ఆత్రం సక్కు, కొల్లాపూర్ తరువాయి 2లో..




### ఏపీ మంత్రుల ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు

#### కార్యక్రమం ఏర్పాట్లపై సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం సమీక్ష

అమరావతి: ఏపీ మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాట్లపై సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఉన్నతస్థాయి సమీక్ష జరిగింది.

ఈ సమావేశానికి డీజీపీ గౌతమ్ సవాంగ్, ఇంటెలిజెన్స్ డీజీ, సీఆర్డీఏ కమిషనర్ నరసింహ ఇతర శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. సచివాలయం సమీపంలోని పార్కింగ్ ఏరియాలో మంత్రుల ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఏర్పాట్లు చేస్తున్నారు.

మరో వైపు సచివాలయం మొదటి బ్లాక్‌లోని సీఎం కార్యాలయ పనులను వైకాపా నేతలు విజయసాయిరెడ్డి, వై.వి.సుబ్బారెడ్డి పరిశీలించారు.

శనివారం ఉదయం 8.30 గంటలకు జగన్ తన ఛాంబర్‌లో అడుగుపెట్టనున్నారు.



## విద్యాసంస్థలు సుప్రీం ఆదేశాలు

# అతిక్రమిస్తే చర్యలు తప్పవు

**: జిల్లా జడ్జి ఆలపాటి గిరిధర్**

విజయనగరం:సుప్రీం కోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు, మార్గదర్శ కాల మేరకు విద్యాసంస్థలు వాటిని పాటించాలని, అతిక్రమిస్తే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా న్యాయమూర్తి ఆలపాటి గిరిధర& తెలిపారు. స్థానిక జిల్లా న్యాయసేవా సంసథ ఆధ్వర్యంలో జరిగిన ఒక సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల నిర్వహణ, ఫీజులవసూలు, విద్య బోధన . మౌళిక సదుపాయాల ఏర్పాటులపై సుప్రీం కోర్టు మార్గదర్శకాలు వెలువరించిందని అన్నారు. బీద విద్యార్థులకు ఉచిత విద్యను తప్పని సరిగా అందివ్వాలని, ఆటస్థలం, గాలి, వెలుతురు, తాగునీరు, ఫైర్‌సేఫ్టీ ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఈమేరకు ప్రభుత్వ యంత్రాంగం, అధికారులు తరుచూ తనిఖీలు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తులు ప్రసాదరావు, వై.హేమలత, సీనియర్ సివిల్ జడ్జి కె.రాంబాబు, జూనియర్ సివిల్ జడ్జిలు ఎం.వి.శేషమ్మ, బి.సరోజ, షేక్ అబ్దుల్ షరీఫ్, సీనియర్ సీనియర్ న్యాయవాది కె.వి.ఎన్.తమ్మ న్నశెట్టి, న్యాయవాద సంఘ ఉపాధ్యక్షులు కె.ఈశ్వరరావు, కె.శ్రీనివాసరావు,జి.త్యం, ఐ.రమేష్, నాగమణి, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## జంగం వర్గాలను ఎస్టీలుగా పరిగణించండి

విజయనగరం: రాజ్యాంగ రీత్యా వచ్చిన హక్కులను కాలరాస్తూ ప్రభుత్వాలు బేడ జంగం కులాన్ని , ఆయా వార్గలకు చెందిన వారిని అణచివేతకు గురిచేస్తున్నారని జంగం హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఎలమర్తి మధు ఆవేదన వ్యక్తం చేవారు. గురువారం ఇక్కడ ఒక ప్రేవటు హెూటల్‌లో జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత రాజ్యాంగంలో ఎస్సీ 59 కులాల్లో సీరియల్ నెంబరు 9లో బేడ బుడ్గ జంగంలెస్సీ 59 కులాల్లో నెంబరు 9 గా గుర్తించారని చెప్పారు. 1976 ఎస్టీ తెగల షెడ్యూల్డ్ ప్రకారం అఖిల భారత గెజిట్ డిశంబర్ 9వ తేదీ 1976లో 838 జి.ఓ జారీచేసిందని తెలిపారు. తదుపరి 1977 డిశంబర్ 15న 23 జిల్లాల్లో బుడగ జంగం కులస్థులకు ఎస్సీ కులధృవపత్రాలు కూడ ఆ మంజూరు చేశారని పేర్కొన్నారు. 2008 వరకు ఈప్రక్రియ సజావుగానే జరిగిందని అయితే కొందరు స్వార్ధపరులు వేరేకులస్థులు ఈ సర్టిఫికెట్లు పొందారని వెంటనే దాని నిర్ధారణ కోసం 144 జివో తీసుకువచ్చామని తెలిపారు. అప్పటి ప్రభుత్వం జె.సి.శర్మతో కమిషన్ వేసి విచారించి నివేదిక సమర్పించిందని మా తెగలు ఎస్సీలకు చెందుతాయని నిర్ధారించిందని తెలిపారు. రాష్ట్ర కేంద్రానికి నివేదిక పంపించిందని ఇప్పటి వరకు అది పెండింగ్‌లో ఉందని వెంటనే మాకు న్యాయం జరగాలని డిమాండ్ చేవారు. కేంద్రం సూచించేలోగా ప్రత్యాన్మయ ఏర్పాటు రాష్ట్ర ప్రభుత్వం చేయాలని కోరారు. లేని పక్షంలో మాకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామన్నారు. త్వరలో సంఘ నిర్ణయం మేరకు ఇడుపులపాయ నుంచి ముఖ్యమంత్రి నివాసం వరకు పాదయాత్ర సంకల్పించామని ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కామాక్షి అమ్మవారి ఆలయంలో ప్రత్యేకపూజలు

విజయనగరం: స్థానిక బొండాడవీధిలో ఉన్న కామాక్షిసమేత ఏకాంబరేశ్వరస్వామివారి ఆలయం పునర్నిర్మాణాన్ని పురస్కరించుకుని 9వతేది వరక ప్రత్యేకపూజాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ అప్పలబత్తుల సోమరాజు అన్నారు.మంగళవారం ఆలయంలో విగ్రహప్రతిష్టాకార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీర్ణావస్థలో ఉన్న ఆలయాన్ని తిరిగి నిర్మాణం జరిపి కామాక్షి అమ్మవారు, గణపతి, ఏకాంబ రేశ్వరస్వామి వార్ల విగ్రహాలను ప్రతిష్టాపన కార్యక్రమం జరుపనున్నామని అన్నారు. ఈనెల9వతేదిన యనమండ్రవేణు గోపాలశాస్త్రి ఆచారత్వంలో సుబ్రహ్మణ్యశాస్త్రి మహాగణపతి, ఏకాంబరేశ్వరస్వామి, కామాక్షి అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించడం జరుగుతుందని పేర్కొన్నారు.విగ్రహప్రతిష్టాపన రోజున శాంతి పౌష్టికహెూమములు జరిపి కామాక్షి అమ్మవారి స్థిరప్రతిష్టా మహెూత్సవాన్ని జరుపుతారని చెప్పారు. విగ్రహప్రతిష్టా మహెూత్సవాల్లో భాగంగా 7వతేది శుక్రవారం ముత్తయిదువులతో కుంకుమపూజాకార్యక్రమం జరుగుతుందని అన్నారు. 5వతేదినుండి 8వతేది వరకు ప్రతీరోజూ సాయంత్రం ఆలయంలో విష్ణుసహస్ర నామపారాయణ, లలితాసహస్ర నామసారాయణ, భక్తిగీతాలాపన కార్యక్రమాలుంటాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు నాగమళ్ల నారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు కాకినాడ శశిభూషణరావు, అలమండపాపయ్యశాస్త్రి, మందరపువరహాచారి, వేముల సురేష్‌బాబు ,మోహన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**అనకాపల్లి మునగపాక మండలం పాటి పల్లి గ్రామంలో దుర్గమాంబ అమ్మవారి పండుగ సందర్భంగా అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతి విష్ణుమూర్తి దంపతులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన వీరికి గ్రామస్తులు స్వాగతం పలికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎంపీ సత్యవతిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆడారి శ్రీమూర్తులు, సరిసా శ్రీనివాసరావు, కోయిలాడ జగదీష్, తదితరులు పాల్గొన్నారు.**

## కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం



విజయనగరం: ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం శ్రీమద్రామయణప్రాంగణం శ్రీరామనారాయణంలో సీతారాముల కళ్యాణం కన్నులపండువగా జరిగింది. పునర్వసు నక్షత్రాన్ని పురస్కరించుకుని గురువారం ఉదయం 7 గంటలకు స్నపనము, అభిషేకం గావించారు. అనంతరం 10 గంటలకు దేవాలయం ప్రధాన అర్చకులు పివిజె చాణక్య, జి.ఎస్.హర్షల ఆధ్వర్యంలో వేదమంత్రాల నడుమ సీతారామకళ్యాణం జరిగింది. ఈ ఉత్సవంలో ప్రాంగణం సిఇఈ టి ఎల్ ఎన్ మూర్తి, పరిపాలనాధికారి ఉమామహేశ్వరరావు, శ్రీనివాసరాజు, ఎం వి రమణ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీగా రాజకుమారి నియామకం



విజయనగరం: జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ గా బి.రాజకుమారిని నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీచేసింది. ఇంతవరకు ఇక్కడ ఎస్పీగా పనిచేస్తున్న ఏ.ఆర్.దామోదర్‌ను హెడ్‌కార్టర్స్‌కు రిపోర్ట్ చేయవలసిందిగా కోరారు. రాజకుమారి గతంలో రాజమండ్రి అర్బన్ ఎస్పీగా , ప్రస్తుతం విజయ వాడ డి.సి.పిగా పనిచేస్తున్నారు. గతంలో పనిచేసిన దామోదర్ జిల్లాలో ఎన్నికలనిర్వహణలో శాంతిబద్రత పర్యవేక్షణలో మంచిపేరు సాధించారు. జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లు సందర్శించి మంచి పట్టు సాధించారు. అయితే చాలా తక్కువ సమయంలో బదిలీ కావడం పట్ల పలువురు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. రాజకుమారి త్వరలో ఛార్జింగ్ తీసుకోనున్నారు.

## గ్రామాల్లో నీటి ఎద్దడి లేదు

### గ్రామీణ నీటి సరఫర ఎస్.ఇ, గాయత్రి వెల్లడి

విజయనగరం : జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో నీటిఎద్దడి నివారణకు తగిన చర్యలు తీసుకుంటున్నామని ఆర్‌డబ్లుఎస్ ఇంజనీర్ టి.గాయత్రి తెలిపారు. గరుగుబిల్లి మండలంలో 25 రక్షిత మంచినీటి పథకాలు, 7 మిని రక్షిత మంచినీటి పథకాలు, ఉన్నాయన్నారు. ఓహెచ్‌ఎస్‌ఆర్‌లు, జిఎల్‌ఎస్‌ఆర్‌లను సంబంధిత గ్రామపంచాయితీ ల ద్వారా శుభ్రపర్చడం క్లోరినేషన్ చేయడం జరగుతుందని తెలిపారు.దీనికి సంబంధించి తగు చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. జి.ఎల్.పురంలో 112 మంది జనాభాకు 3 బోర్లు,సోలార్ స్కీమ్ నిర్మాణం జరిగిందన్నారు. గుర్లలోని కోటగండ్రేడు పంచాయితీలో 13 బోర్లు, 2 పిడబ్లుఎస్ స్కీమ్‌లు, ఉన్నాయని 4 రోజుల క్రకితం ప్రధాన పిడబ్లుఎస్ పంపు హౌస్ మీటరు కాలిపోయిందని వెంటనే మీటరు వేశామని తెలిపారు.

వేసవి దృష్ట్యా 13 బోరుబావులు క్రాష్ ప్రోగ్రాం ద్వారా రిపేర్లు చేవామన్నారు. కురుపాంలో రుజ్జలి గ్రామంలో 162 మంది జనాభాకు 3 బోర్లు, సోలార్ స్కీమ్ నిర్మాణంఉన్నాయన్నారు. ఈ బోరులో నీటిమట్టం పెంచేందుకు పంచాయితీ నిధుల నుండి డ్రిల్ చేయాలని ఆదేవాలు ఇచ్చామన్నారు. గరుగబిల్లి లోని తోటపల్లి గ్రామంలో 833 మంది జనాభాకు 9 బోర్లు ఉన్నాయని, 7 పనిచేస్తున్నాయని తెలిపారు. తోటపల్లి బ్యారేజ్ ఎడమ కాలువ నీరు విడిచిపెడితే భూగర్భజలాల పెంపుతో మళ్ళీ నీరు పుష్కలంగా ఉంటుందని తెలిపారు. బలిజిపేటలో వెంగాపురంలో 2,486 మంది జనాభా ఉన్నారని 90 కెఎల్ సామర్ధ్యంగల సిపి డబ్ల్యుఎస్ స్కీమ& ద్వారా నీటిసరఫరా జరుగుతుందని తెలిపారు. మిగతా గ్రామాల్లో కూడా ఇంకా నీటి ఎద్దడిపై సత్వర చర్యలు తీసుకుంటున్నామని ఎక్కడా ఇబ్బంది లేదని తెలిపారు.

# ఘనంగా వైసీపీ విజయోత్సవ ర్యాలీ




సబ్బవరం : పెందుర్తి ఎమ్మెల్యేగా అన్నంరెడ్డి అధీఫ్‌రాజ్ అఖండ విజయం సాధించిన తరువాత వైసీపీ విజయోత్సవ ర్యాలీ సబ్బవరంలో ఘనంగా జరిగింది. బిసి సెల్ అధ్యక్షులు కొటాన రాము పర్యవేక్షణలో మండల నాయకులు కార్యకర్తలతో ర్యాలీ ఘనంగా జరిగింది. పాతరోడ్డు సమీపంలో అధీప్‌రాజ్‌కు ఘన స్వాగతం కొటాన రాము, తుంపాల అప్పారావు సబ్బవరపు నారాయణమూర్తి, ఘన స్వాగతం పలికారు.పాతరోడ్డు నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభించి జోడుగుల్లు మీదుగా సబ్బవరం కూడలి నుండి గిర్లైవానిపాలెం జంక్షన్ వరకు అక్కడి నుండి సాయినగర్ వరకు కార్యకర్తలు నాయకులు ఆనందోత్సాహాలతో విజయోత్సవ ర్యాలీ డప్పు వాయిద్యాలతో బాణసంచాలతో విజయోత్సవ ర్యాలీ ఘనంగా జరిగింది. అనంతరం సబ్బవరం లో బహిరంగ సభ జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధీప్‌రాజ్ మాట్లాడూతఅవినీతి రహిత పాలన వైఎస్సార్ పార్టీ అందిస్తుందన్నారు. పార్టీల కతీతంగాపాలన సాగిస్తుందన్నారు. నవరత్న పథకాలను తూచాతప్పకుండా అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. పెందుర్తి నియోజకవర్గం సమస్యలు పరిష్క రిస్తామని అన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా అధి కార ప్రతినిధి వనం అచ్చెం నాయుడు గొర్లె అచ్చెం నాయుడు, మండల సముద్రం, తారుశెట్టి శేషు, బాబు, కర్రి బాబు, దనిమిరెడ్డి శ్రీను, వడ్డాది అప్పల రాజు, కె.రాజు, టి శేఖర్, ఎల్.కేశవరావు, పరవాడ రమణ, ఎస్ బుజ్జి తదితరులు పాల్గొన్నారు.



**మొదటి పేజీ తరువాయి**

## వడ్డీరేట్లు తగ్గాయ్..

గురువారం వెల్లడించింది. ఇందులో రెపో రేటుపై పావు శాతం కోత విధించింది. ప్రస్తుతం రెపో రేటు 6శాతంగా ఉండగా.. తాజా నిర్ణయంతో అది 5.75శాతానికి చేరింది. రివర్స్ రెపో రేటు, బ్యాంక్ రేటును వరుసగా 5.50శాతం, 6శాతానికి సవరించింది. ఆర్థిక వృద్ధి నెమ్మదించడం, ద్రవ్యోల్బణం తగ్గుముఖం పట్టడంతో వడ్డీరేట్లను తగ్గించాలని ఆర్‌బీఐ నిర్ణయించింది. పరపతి విధాన సమీక్షలో ఇందుకు ఏకగ్రీవ ఆమోదం లభించింది. ఆర్‌బీఐ వరుసగా మూడు సమీక్షల్లోనూ వడ్డీరేట్లను తగ్గించడం విశేషం. ఈ నిర్ణయంతో గృహ, వాహన రుణాలపై వడ్డీభారం తగ్గనుంది.

2010 జులై తర్వాత రెపో రేటు 5.50శాతంగా ఉండగా.. ఆ తర్వాత ఇంత తక్కువ స్థాయికి పడిపోవడం మళ్లీ ఇప్పుడే. కాగా.. వడ్డీరేట్ల తగ్గింపుతో స్టాక్ మార్కెట్లలో బ్యాంకింగ్ షేర్లు కుదేలయ్యాయి. హెచ్‌డీఎఫ్‌సీ, కొటక్ మహింద్రా, ఆర్‌బీఎల్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్ తదితర షేర్లు నష్టాల్లో ట్రేడ్ అవుతున్నాయి. తదుపరి ద్వైమాసిక సమీక్ష నిర్ణయాలు ఆగస్టు 7న వెలువడనున్నాయి.

ఆర్‌బీఐ నిర్ణయాలు

రెపో రేటు 25 బేసిస్ పాయింట్లు తగ్గించి 5.75శాతానికి కుదింపు, జీడీపీ అంచనాలను 7శాతానికి సవరింపు. అంతకుముందు జీడీపీ 7.2శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ అంచనా వేసింది, 2019-20 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో ద్రవ్యోల్బణం 3.0-3.1శాతంగా, రెండో అర్ధభాగంలో 3.4-3.7శాతంగా ఉండొచ్చని అంచనా, ఆర్టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ ట్రాన్సాక్షన్‌పై ఛార్జీలు ఎత్తివేత. ఈ ప్రయోజనాలను బ్యాంకులు వినియోగదారులకు బదిలీ చేయాలని ఆదేశించింది. ఏటీఎం ఛార్జీలను పరిశీలించేందుకు త్వరలో కమిటీ ఏర్పాటు. కూరగాయాలు, పండ్ల ధరల పెరుగుదలతో ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని అంచనా.

డిజిటల్ లావాదేవీలపై ఛార్జీల రద్దు

బ్యాంకు ఖాతాదారులకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శుభవార్త ప్రకటించింది. డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు ఆర్టీజీఎస్, ఎన్‌ఈఎఫ్‌టీ ద్వారా చేసే నగదు బదిలీలపై ఛార్జీలను తొలగించింది. గురువారం జరిగిన ద్రవ్య పరపతి విధాన సమీక్షలో ఆర్‌బీఐ ఈ మేరకు నిర్ణయం తీసుకుంది. సమీక్ష నిర్ణయాలను ప్రకటిస్తూ ఈ విషయాన్ని తెలియజేసింది. బ్యాంకులు ఈ ప్రయోజనాలను తమ ఖాతాదారులకు బదిలీ చేయాలని ఆదేశించినట్లు వెల్లడించింది.

ఎక్కువ మొత్తంలో నగదు బదిలీ కోసం రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ సిస్టమ్(ఆర్టీజీఎస్), రూ. 2 లక్షల వరకు నగదు లావాదేవీల కోసం నేషనల్ ఎలక్ట్రానిక్ ఫండ్స్ ట్రాన్స్‌ఫర్ (ఎన్‌ఈఎఫ్‌టీ) వ్యవస్థను ఉపయోగిస్తాం. అయితే వీటి ద్వారా నగదు బదిలీలు చేసినప్పుడు బ్యాంకులు కొంత ఛార్జీలు తీసుకుంటాయి. ప్రభుత్వరంగ అతిపెద్ద బ్యాంకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ఎన్‌ఈఎఫ్‌టీ లావాదేవీలపై రూ. 1 నుంచి రూ. 5 వరకు, ఆర్టీజీఎస్ లావాదేవీలపై రూ. 5 నుంచి రూ. 50 వరకు ఛార్జీలు వసూలు చేస్తోంది.

సాధారణంగా ఈ లావాదేవీలపై బ్యాంకుల నుంచి ఆర్‌బీఐ ఛార్జీలు వసూలు చేస్తుండటంతో బ్యాంకులు ఖాతాదారుల నుంచి రుసుము తీసుకుంటున్నాయి. అయితే డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించేందుకు గానూ ఈ ఛార్జీలను రద్దు చేస్తున్నట్లు ఆర్‌బీఐ నేడు ప్రకటించింది. బ్యాంకులు కూడా ఈ ప్రయోజనాలను ఖాతాదారులకు బదిలీ చేయాలని స్పష్టం చేసింది. దీనికి సంబంధించి వారంలోగా అన్ని బ్యాంకులకు సూచనలు జారీ చేస్తామని తెలిపింది. దీంతో పాటు ఏటీఎం ఛార్జీలను కూడా పరిశీలించేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆర్‌బీఐ వెల్లడించింది.

## రైతు భరోసా..

అనుబంధ రంగాలపై ఆశాఖ అధికారులతో తాడేపల్లిలోని తన నివాసంలో గురువారం జగన్ సమీక్ష నిర్వహించారు. నకిలీ విత్తనాల చలామణిపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. నకిలీ విత్తనాల వ్యాపారులపై కఠినంగా వ్యవహరించాలని, అక్రమాలు జరిగితే జైలుకు పంపేందుకు కూడా వెనకడుగు వేయవద్దని సూచించారు. విత్తన చట్టం తేవాలని, అందుకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. గ్రామ సచివాలయాల ద్వారా విత్తనాలు, ఎరువుల పంపిణీ జరగాలన్నారు. మంచి సలహాలు ఇచ్చే అధికారులు, సిబ్బందికి సన్మానం చేస్తామన్నారు. రైతులకు బీమా సౌకర్యం సక్రమంగా అందించే బాధ్యత తమదేనన్న సీఎం.. ప్రీమియం కూడా పూర్తిగా ప్రభుత్వమే చెల్లిస్తుందన్నారు. రైతులకు కనీస మద్దతు ధర అందేలా చూడాలని, రైతులకు ప్రభుత్వ సేవలపై విశ్వసనీయత పెంచాలని సూచించారు. ఎవరు అవినీతికి పాల్పడినా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. రూ.3వేల కోట్లతో మార్కెట్ స్థిరీకరణ నిధిని బడ్జెట్‌లో పెడతామని ప్రకటించారు. రైతులకు నష్టం కలగకుండా ఈ నిధి ద్వారా సాయమందిస్తామని తెలిపారు.

## 13 నుంచి ఆర్టీసీ సమ్మె

ఆరోపించారు. తాము చేపట్టనున్న సమ్మె.. యాజమాన్య వైఖరికి నిరసగానే తప్ప ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాదని దామోదర్ స్పష్టంచేశారు.

ఆ నిధులను బడ్జెట్‌లో పెట్టి ఆదుకోవాలి

తమ డిమాండ్లను ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యం సానుకూలంగా పరిశీలించాలని దామోదర్ కోరారు. పాదయాత్ర సమయంలో సీఎం జగన్ అనేక హామీలిచ్చారని.. తమ డిమాండ్లను ఆయన పరిశీలిస్తారని ఆశిస్తున్నామన్నారు. ఆర్టీసీని ఆర్థికంగా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి రూ.3,700 కోట్లు ఇవ్వాలని.. ఆ నిధులను బడ్జెట్‌లో పెట్టాలన్నారు. సంస్థకు వచ్చిన నష్టాన్ని ఏటా ప్రభుత్వమే భరించాలని కోరారు. ఆర్టీసీ నష్టాలకు కార్మికులు కారణం కాదన్నారు. తమ న్యాయపరమైన డిమాండ్లు పరిష్కరించకపోతే సమ్మె తప్పదని దామోదర్ స్పష్టం చేశారు. జూన్ 13 నుంచి సమ్మెకు వెళ్తున్నట్లు ఇప్పటికే కార్మిక సంఘాలు స్పష్టం చేసిన విషయం తెలిసిందే.

## మోదీకి స్వాగతం పలకనున్న సీఎం జగన్

అధ్యక్షతన జరిగే నీతి ఆయోగ్ సమావేశానికి సీఎం జగన్ హాజరు కానున్నారని సమాచారం. నీతి ఆయోగ్ సమావేశానికి అన్ని రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లు, లెఫ్టినెంట్ గవర్నర్లు, కేంద్రమంత్రులు, ఉన్నతాధికారులు హాజరు కానున్నారు.

## ఎమ్మెల్సీకి రాజీనామా చేస్తున్నా

కోలగట్ల రాజీనామా చేశారు. గురువారం మధ్యాహ్నం శాసనసభ కార్యదర్శి కె సత్య నారాయణ రావుకి తన రాజీనామా లేఖను సమర్పించారు.

## తెరాసలో సీఎల్పీ విలీనం

నుంచి బీరం హర్షవర్ధన్ రెడ్డి, భూపాలపల్లి నుంచి గండ్ర వెంకటరమణారెడ్డి, తాండూరు ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి తెరాసలో చేరినట్టు ప్రకటించారు.

తామంతా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎన్నికయ్యామని.. ప్రస్తుతం వున్న ఎమ్మెల్యేల్లో మూడింట రెండొంతుల మంది తెరాస శాసనసభాపక్షంలో చేరాలని నిర్ణయించుకున్నందున తమను ఆ పార్టీలో విలీనం చేయాలని స్పీకర్‌కు లేఖ రాశారు. ఈ క్రమంలోనే తెరాస శాసనసభాపక్ష నేత కూడా ఆ 12 మందినీ విలీనం చేసుకొనేందుకు తమకెలాంటి అభ్యంతరం లేదని స్పష్టంచేశారు. వీటన్నింటినీ ఆధారంగా చేసుకొని రాజ్యాంగంలోని పదో షెడ్యూల్ ప్రకారం ఆ 12 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలనూ తెరాస శాసనసభాపక్షంలో విలీనం చేస్తూ స్పీకర్ నిర్ణయంతీసుకున్నారు. దానికనుగుణంగా 12 మందికి తెరాస సభ్యుల వైపు సీట్లు కేటాయించాలని ఆదేశించారు. ఈ మేరకు అసెంబ్లీ కార్యదర్శి బులెటెన్ విడుదల చేశారు. దీంతో ప్రస్తుతం అసెంబ్లీలో తెరాస బలం అధికారికంగా 100కి చేరగా.. ఇద్దరు స్వతంత్రులతో కలిపి 102కి చేరింది. కాంగ్రెస్ బలం 6కి పడిపోవడంతో ప్రతిపక్ష హోదాను కోల్పోయింది. ఏడుగురు సభ్యులతో రెండో అతిపెద్ద పార్టీగా ఎంఐఎం నిలిచింది.

## ఎస్‌సీఓ సదస్సు భారత్, పాక్ ప్రధానుల భేటీ లేనట్లే

న్యూఢిల్లీ : షాంఘై సహకారం సంఘం (ఎస్‌సీఓ) సదస్సు నేపథ్యంలో భారత దేశ ప్రధాని నరేంద్ర మోదీ, పాకిస్థాన్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ ద్వైపాక్షిక సమావేశానికి ఏర్పాట్లు చేయడం లేదని భారత ప్రభుత్వం ప్రకటించింది.

ఎస్‌సీఓ సమావేశాలు ఈ నెల 13, 14 తేదీల్లో కిర్గిజ్‌స్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరుగుతాయి. భారత దేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి రవీశ్ కుమార్ విలేకర్లతో గురువారం మాట్లాడుతూ తనకు తెలిసినంత వరకు మన ప్రధాన మంత్రి, పాకిస్థాన్ ప్రధాన మంత్రి మధ్య ద్వైపాక్షిక సమావేశానికి ఎటువంటి ఏర్పాట్లు జరగడం లేదన్నారు. సమీప భవిష్యత్తులో ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక చర్చలకు ప్రణాళికలేవీ లేవని తెలిపారు. భారత వాయు సేన స్థావరం పఠాన్‌కోట్‌పై 2016 జనవరిలో ఉగ్రవాద దాడి జరిగినప్పటి నుంచి భారత్-పాక్ మధ్య చర్చలు నిలిచిపోయాయి. ఉగ్రవాదం, చర్చలు ఒకే సమయంలో సాధ్యం కాదని భారత దేశం స్పష్టం చేసింది.

# విజయభాను సంపాదకీయం

## పరిషత్ టీఆర్ఎస్ కైవశం

పరిషత్ ఎన్నికలలో టీఆర్ఎస్ విజయ దుందుభి మోగించి, తెలంగాణలో తిరుగులేని ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకున్నది. రాష్ట్రంలో టీఆర్ఎస్‌కు ఎదురులేదనేది ఇప్పటికే స్పష్టమైనప్పటికీ, లోక్‌సభ ఎన్నికలలో పార్టీ ఆశించినట్టు పదహారు స్థానాలు దక్కకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. కానీ జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలలో ప్రజలు మళ్ళా టీఆర్ఎస్‌కు అసాధారణ విజయా న్ని కట్టబెట్టారు. ఎన్నికలు జరిగిన మొత్తం 32 జిల్లాల్లోనూ టీఆర్ఎస్ పూర్తి పట్టు సాధించింది. 32 జిల్లాల్లో 5, 817 ఎంపీటీసీ, 538 జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికలు జరిగాయి. వీటిలో 158 ఎంపీటీసీ, నాలుగు జడ్పీటీసీ స్థానాలను టీఆర్ఎస్ ఏకగ్రీవంగా గెలుచుకున్నది. ఏకగ్రీవంతో కలిపి మొత్తం 3,571 ఎంపీటీసీ, 449 జడ్పీటీసీ స్థానాలను టీఆర్ఎస్ గెలుచుకొని తెలంగాణ వ్యాప్తంగా తన శక్తిని చాటుకున్నది. లోక్‌సభ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ప్రతిపక్షాలకు పరిషత్ ఎన్నికలపై కొంచెం ఆశ పుట్టిన మాట వాస్తవం. కానీ కాంగ్రెస్, బీజేపీ ఇతర రాజకీయపక్షాలు చెప్పుకోదగిన బలాన్ని ప్రదర్శించలేకపోయాయి. కాంగ్రెస్ 75 జడ్పీటీసీలను మాత్రమే దక్కించుకున్నది. 1380కి పైగా ఎంపీటీసీలలో విజయం సాధించింది. కాంగ్రెస్‌కు ఏ ఒక్క జిల్లాలోనూ జడ్పీటీసీ బలం సింగిల్ డిజిట్‌కు దాటలేదు. ఐదు జిల్లాల్లో ఒక్క జడ్పీటీసీని గెలుచుకోలేకపోయింది. ఎనిమిది జిల్లాల్లో ఒకే ఒక్క జడ్పీటీసీ వంతున గెలుచుకున్నది. ఆరు జిల్లాల్లో ప్రతిపక్షాలకు ఒక్క జడ్పీటీసీ కూడా దక్కలేదు. పరిషత్ ఎన్నికలలో బీజేపీ బలహీనత స్పష్టంగా బయటపడ్డది. ఎనిమిది జడ్పీటీసీలను, 206 ఎంపీటీసీలను మాత్రమే గెలుచుకోగలిగింది.

పంచాయతీరాజ్ వ్యవస్థను ప్రక్షాళన చేసి, స్థానిక సంస్థలకు విధులు, బాధ్యతలు అప్పగించాలనేది ముఖ్యమంత్రి సంకల్పం. ప్రజాప్రతినిధులు కూడా బాధ్యతతో వ్యవహరించాలనేది కేసీఆర్ దృక్పథం. ఈ నేపథ్యంలో ప్రజలు స్థానిక సంస్థలలో టీఆర్ఎస్‌కు పట్టం కట్టడానికి ప్రాధాన్యం ఏర్పడ్డ ది. స్థానిక సమరం ముగియడంతో ఎన్నికల ఘట్టం ముగిసింది. కానీ కేసీఆర్ చేపట్టబోయే కార్యాచరణ ముందున్నది. ప్రజలు, స్థానిక ప్రజా ప్రతినిధులు కలిసికట్టుగా ముఖ్యమంత్రి మార్గదర్శనం మేరకు బంగారు తెలంగాణ నిర్మాణంలో భాగస్వాములు కావాలె. టీడీపీ 21, వామపక్షాలు 71 ఎంపీటీసీ స్థానాలను మాత్రం గెలుచుకోగలిగాయి. ఓటింగ్ యంత్రాల ద్వారా కాకుండా బ్యాలట్ పత్రాల ద్వారా ఈ ఎన్నికలు జరిగాయి. దీనివల్ల కొందరు నాయకులు తమ పార్టీ పరాజయానికి ఈవీఎంలు కారణమనే అవకాశం లేకుండాపోయింది. తెలంగాణ పోరాటంలో కేసీఆర్ నాయకత్వం పట్ల ప్రజలు దృఢమైన విశ్వాసాన్ని ప్రదర్శించా రు. సొంత రాష్ట్రం ఏర్పడిన తర్వాత టీఆర్ఎస్ తెలంగాణ రాజకీయాలను శాసించడానికి కార ణం ప్రజల అండదండలే. గత ఐదేండ్లలో పరిపాలనా దక్షుడిగా కేసీఆర్ ఖ్యాతి దేశవ్యాప్తమైంది. ఈ నేపథ్యంలో ప్రజలు టీఆర్ఎస్‌కు అనుకూలంగా ప్రజలు ఏకపక్ష తీర్పు ఇవ్వడం మొదలైంది. గ్రామ పంచాయతీ ఎన్నికలలో కూడా టీఆర్ఎస్ గెలుపు అపూర్వమైనదే. 12, 751 గ్రామాలలో ఎన్నికలు జరిగాయి. ఇందు లో 2,134 గ్రామాలలో ఎన్నిక ఏకగ్రీవంగా జరిగితే, అందులో 1,869 టీఆర్ఎస్‌కే లభించా యి. మొత్తంగా 9,156 గ్రామాలలో టీఆర్ఎస్ గెలిచింది. అసెంబ్లీ ఎన్నికలలోనూ ప్రజలు కేసీఆర్ నాయకత్వం పట్ల అసాధారణ అపారమైన విశ్వాసాన్ని ప్రదర్శించారు. లోక్‌సభ ఎన్నికలలో రాష్ట్రంలో బీజేపీ నాలుగు స్థానాలను గెలుచుకున్నంత మాత్రాన బలపడినట్టు కాదని ఈ పరిష త్ ఎన్నికలతో స్పష్టమైపోయింది. ఒడిశాలో అసెంబ్లీ ఎన్నికలలో బీజూ జనతాదళ్ నాయకు డు నవీన్ పట్నాయక్‌కు ఐదోసారి విజయం అందించిన ప్రజలు లోక్‌సభ ఎన్నికలలో మాత్రం కొంచెం మోదీ వైపు మొగ్గుచూపడం గమనార్హం. తెలంగాణలోనూ మోదీ ప్రభావం కొంత పడినప్పటికీ, బీజేపీ శ్రేణులు ఊహిస్తున్నంత గొప్పగా ఏమీ లేదు. బీజేపీ, కాంగ్రెస్ గెలుచుకున్న లోక్‌స భ స్థానాల పరిధిలోనూ పరిషత్ ఎన్నికలలో టీఆర్ఎస్ ఘన విజయం సాధించింది. కేసీఆర్ పట్ల ప్రజలకున్న దృఢమైన విశ్వాసం పట్ల ఎవరికి అనుమానాలు లేవు. కానీ టీఆర్ఎస్ ఒక పార్టీగా పటిష్టమైన నిర్మాణంతో గ్రామ స్థాయిలో వేళ్ళూనుకున్నదా అనే సందేహాలుండేవి. గ్రామపంచాయతీ, పరిషత్ ఎన్నికల తీరును గమనిస్తే, టీఆర్ఎస్ నిర్మాణం బలంగా ఉన్నట్టు బోధపడుతున్నది. తెలంగాణ ఏర్పడిన నాటినుంచి వ్యవసాయం, పరిశ్రమలు, విద్య మొదలైన ప్రతిరంగంలో మౌలిక మార్పులు తేవడంపై ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టిసారించారు. పరిపాలనారంగంలో కూడా భారీ మార్పులు చేపడుతున్నారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణ జరిగి పరిపాలనారంగం ప్రజలకు చేరువైన తర్వాత జరిగిన మొదటి స్థానిక ఎన్నికలు ఇవి.

# ఆస్ట్రేలియాతో అంత ఈజీ కాదు: సచిన్

### తదుపరి మ్యాచ్‌పై మాస్టర్‌బ్లాస్టర్ విశ్లేషణ



లండన్: ప్రపంచకప్‌లో టీమిండియా తొలి అడుగు ఘనంగా వేసింది. దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో ఆరు వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. రోహిత్‌శర్మ(122; 144 బంతుల్లో 13ఇ4, 2ఇ6) శతకంతో అదరగొట్టగా.. చాహల్ 4/51, బుమ్రా 2/35, భువి 2/44 బంతితో మాయ చేశారు. దీంతో 15 బంతులు మిగిలిఉండగానే కోహ్లీసేన 228 పరుగుల లక్ష్యాన్ని ఛేదించింది. ఇదిలా ఉండగా జూన్ 9న ఆస్ట్రేలియాతో జరగబోయే తర్వాతి మ్యాచ్ అంత తేలికగా ఉండబోదని టీమిండియా మాజీ క్రికెటర్, మాస్టర్ బ్లాస్టర్ సచిన్ తెండూల్కర్ అభిప్రాయపడ్డాడు. ఆయన మాట్లాడుతూ దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో టీమిండియా సంపాదించిన ఆత్మవిశ్వాసాన్ని లోపల సర్ది తదుపరి మ్యాచ్‌కి సన్నద్ధమవ్వాలని పిలుపునిచ్చాడు. అలాగే ప్రస్తుతమున్న ఆసిస్ జట్టు ఎంతో బలంగా ఉండడంతోపాటు పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉందని చెప్పాడు.

ఆ జట్టు ఎంత బలంగా ఉన్నా కోహ్లీసేన ముందడుగువేస్తుంది. వారికేం కావాలో దానిపై దృష్టిపెట్టి సాధిస్తారు. ఓవల్ వేదికగా జరగబోయే ఈ మ్యాచ్ చాలా ఆసక్తికరంగా ఉంటుంది. ఈ పిచ్‌లో బౌన్సింగ్ ఎక్కువగా ఉంటుంది. అది ఆసిస్ బౌలర్లకు ఎంతగానో ఉపయోగపడుతుంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా బౌలింగ్ అటాక్ మెరుగ్గా ఉంది. అయినా టీమిండియా వారిని ఎదుర్కొంటుంది. గతంలోనూ ఇదే జట్టుపై భారత్ మంచి ప్రదర్శనే చేసింది. కోహ్లీసేన వారితో ఆడేందుకు సిద్ధంగా ఉంటుంది. డేవిడ్ వార్నర్, స్టీవ్‌స్మిత్ తిరిగి జట్టులో చేరడంతో అది మరింత బలంగా మారింది. ముఖ్యంగా వార్నర్ ఐపీఎల్‌లో అద్భుతంగా ఆడాడు. అతడిలో పరుగులు తీయ్యాలనే కసి ఇంకా ఉంది అని సచిన్ పేర్కొన్నాడు.

ఇక కోహ్లీబృందానికి సచిన్ పలు సూచనలు చేశాడు. ఒకవేళ ఆసిస్ బౌలింగ్ ధాటికి వికెట్లు పోయినా దాని గురించి పెద్దగా కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పాడు. ఇంగ్లాండ్ లాంటి బౌన్సీ పిచ్‌లపై వికెట్లు పడినంత మాత్రాన టీమిండియా తక్కువేమీ కాదని చెప్పాడు.

వాళ్లు మనల్ని ఇబ్బంది పెట్టినా మన బౌలర్లు వారిని అడ్డుకుంటారని భరోసా ఇచ్చాడు. అంతిమంగా స్కోరుబోర్డు మీద పరుగులే జట్టు విజయాన్ని నిర్దేశిస్తుందని చెప్పాడు.

# 30 నిమిషాల ప్రయాణానికి అదనంగా 22 నిమిషాలు..

### వెల్లడించిన టామ్ టామ్ అనే సంస్థ

ముంబయి: ప్రపంచంలోనే అత్యంత రద్దీ నగరంగా 2018కిగానూ తొలిస్థానంలో ముంబయి నిలిచింది. టామ్ టామ్ అనే స్వతంత్ర సంస్థ నిర్వహించిన సర్వే ప్రకారం..ప్రపంచ వ్యాప్తంగా మెట్రో నగరాల్లో చేసిన సర్వే ప్రకారం ముంబయి అత్యంత రద్దీ నగరంగా నమోదైంది.రద్దీ రహిత ప్రపంచం పేరుతో ఈ సంస్థ ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా ప్రపంచ వ్యాప్తంగా అధ్యయనం చేసింది. ఈ సర్వే నివేదిక ప్రకారం..

ముంబయిలోకి ఏదైనా ప్రదేశానికి వెళ్లడానికి పట్టే కాలం 30 నిమిషాలు అనుకున్నట్లయితే రద్దీ కారణంగా ఉదయం పూట మరో 24 నిమిషాలు ఎక్కువ సమయం పడుతోంది. ఇక సాయంత్రం వేళల్లో అయితే 30 నిమిషాల ప్రయాణానికి మరో 31 నిమిషాలు అదనంగా వెచ్చించాల్సి వస్తోంది. హైవేల్లో 56 శాతం రద్దీ ఎక్కువగా ఉండగా, సాధారణ రహదారులపై 73 శాతం అధిక రద్దీ ఉంటోంది. ఇక గతేడాది మొత్తంలో మార్చి 2న అత్యంత తక్కువగా రద్దీశాతం నమోదవ్వగా.. ఆగస్టు 21న అత్యధికంగా నమోదయ్యింది. సాధారణ రద్దీ కంటే ప్రతిరోజూ సగటున 16శాతం రికార్డవుతుండగా..ఆగస్టు 21న మాత్రం 111% నమోదయింది.

ఇక రాజధాని దిల్లీలోనూ ఇలాంటి పరిస్థితే నెలకొంది. ప్రతి 30 నిమిషాల ప్రయాణానికి అదనంగా 22 నిమిషాలు వెచ్చించాల్సి వస్తోంది. సాయంత్రం వేళల్లో అయితే 29 నిమిషాలు ఆలస్యంగా ప్రయాణించాల్సి వస్తోంది. అయితే 2017లో కంటే దిల్లీలో పరిస్థితి మారిందనే చెప్పాలి. దిల్లీలో తీసుకొచ్చిన సరి-బేసి విధానం వల్ల 4% రద్దీ తగ్గింది. టామ్ టామ్ సంస్థ చెప్పిన వివరాల ప్రకారం ముంబయి 65% రద్దీతో మొదటి స్థానంలో ఉంది. 63%తో బొగోటా రెండో స్థానంలో, 56%తో మాస్కో మూడో స్థానంలో, 53%తో జకార్తా నాలుగు, 36%తో పారిస్ ఐదోస్థానంలో ఉన్నాయి.

# దక్షిణాఫ్రికాతో మ్యాచ్‌లో.. ధోనీ దేశభక్తి

### ట్విటర్‌లో ఫొటోలు వైరల్



సౌథాంప్టన్: దక్షిణాఫ్రికాతో బుధవారం జరిగిన మ్యాచ్‌లో టీమిండియా ఆరు వికెట్లతో ఘన విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మ్యాచ్‌లో ధోనీ వికెట్ కీపింగ్ చేస్తూ పచ్చరంగు గ్లౌజులు ధరించాడు. వాటిపై భారత ఆర్మీకి చెందిన బలిదాన్ (ఆత్మార్పణం) గుర్తు ఉండటంతో దేశంపై అతడికున్న అభిమానాన్ని చాటుకున్నాడు. దీనిని గుర్తించిన ధోనీ అభిమానులు ఆ గ్లౌజుల ఫొటోలను ట్విటర్‌లో షేర్ చేస్తూ.. ఇండియన్ ఆర్మీపై అతనికున్న అభిమానాన్ని కొనియాడుతున్నారు.

కాగా ఈ మ్యాచ్‌లో ధోనీ మిడిల్‌ఆర్డర్‌లో వచ్చి బాధ్యతాయుతంగా ఆడి 34 పరుగులు చేశాడు. జట్టు విజయంలో కీలక పాత్ర పోషించడంతో పాటు తొలి ఇన్నింగ్స్‌లో ఫెలుక్వాయోను స్టంపౌట్ చేశాడు. ఈ సందర్భంగా ధోనీ ధరించిన గ్లౌజులకు ఉన్న బలిదాన్ గుర్తు అభిమానులను విశేషంగా ఆకట్టుకుంది. ఇదిలా ఉండగా 2011లో ధోనీకి లెఫ్టినెంట్ కల్నల్ గౌరవ హోదా దక్కిన విషయం తెలిసిందే. ఆ సమయంలో అతను స్వల్పకాల శిక్షణకు కూడా వెళ్లాడు. అగ్రాలో నిర్వహించిన ఈ ట్రైనింగ్‌లో ధోనీ ఐదుసార్లు పారాచూట్ డైవింగ్ చేశాడని సమాచారం.

అయితే ధోనీకి ఆర్మీలో చేరాలని ఎంతో ఇష్టం ఇప్పటికే ఈ విషయాన్ని అనేకసార్లు బయటపెట్టాడు. మరోవైపు పుల్వామా ఉగ్రదాడి నేపథ్యంలోనూ ధోనీ ఇలాగే చేశాడు. ఆస్ట్రేలియాతో రాంచీలో జరిగిన మ్యాచ్ సందర్భంగా టీమిండియా ఆటగాళ్లకి ఆర్మీ క్యాపులు అందించాడు. ఆ మ్యాచ్‌లో భారత జట్టు మొత్తం క్యాపులు ధరించి ఆడింది.

# సమయం కవి

## 'విజృంభణ'

ఎంత సిరిగల దేశం మనది?
'భారతదేశం' మనది.
నగదు రహిత లావాదేవీలు గల దేశం కావాలంటే;
ప్రపంచ దేశాలలో ఏ స్థానం మనది!
రాజనీతి చతురులచే
చెంచులక్ష్మి ఆటబొమ్మయైయింది.
తాతల - ముత్తాతల కాలంలో
రూపాయి బిళ్ల బొడ్డు గొమ్మున
ముమ్మారు తీసి దాసుకునేవాళ్లు
అమ్మోయి! ఎక్కడ ఖర్చైపోతుందన్న భయం
'అంత అపురూపమైన రూపాయి బిళ్ల'
ఇప్పుడు చెంచులక్ష్మి అందరి చేతుల్లో
శివ తాండవమాడుతుంది... ॥ఎంత సిరి॥
చిల్లర పైసాలు ఏనాడో!... చచ్చాయి
పరిమితిగా మిగిలింది 'రూపాయి బిళ్ల'
ప్రభుత్వ ఖజానా గండి పడకూడదనే గదా!
ఇన్‌కంటాక్స్ - ఐటి దాడులు జరిగేది
ప్రభుత్వం బాగుంటేగ... ఇదంతా!
ప్రభుత్వ ఉద్యోగుల జీతభత్యాలు పెరిగేది!
నిరుద్యోగభృతికి - రేపటి రూపకల్పన జరిగేది
నిరుపేదల ఇక్కట్లు తీరేది!.... ॥ఎంత సిరి॥
డబ్బునా! ఆకలి తీరని రోజు
డబ్బునా! నిదురలేమి రోజు
డబ్బునా! ఆత్మహత్యల రోజు
ధనికుల గుండెల్లో దడ, దడలు పుట్టెరోజు
అదే నోట్లు రద్దు పర్చె రోజు 8-11-2016వరోజు.
ఎక్కడున్నారు నల్లధనం కుబేర్లు!
అది మీలోనే ఉన్నారు - మబ్బి పెడ్తున్నారు
పురుషుల క్రింద పెట్టి - మలినం చేస్తున్నారు.
'పెద్ద నోట్లు రద్దు అనగానే'
దేవాలయం హుండీలలో వేస్తున్నారు
సంద్రం - సాగరాలలో - కుళ్లు కాలువలో పారవేస్తున్నారు
చెంచులక్ష్మిని అంగభంగం చేస్తున్నారు
చివరికి రావణకాష్టంలో కాల్చివేస్తున్నారు.... ॥ఎంత సిరి॥
అదేదో! పేదోళ్లకి కివ్వొచ్చుగా
మనసు రాకున్నది - చట్టం నేరమన్నది
నల్ల కుబేరులు - దేశ ద్రోహ చర్యలు విడనాడాలంటే,
విజృంభణ వల - తప్పదు మరి
ఈ విజృంభణ వలలో చిక్కుకున్నది
బలియైనది - చిరు- చిరుచేపలే
తిమింగిళాలు పట్టుబడేదేన్నడు?... ॥ఎంత సిరి॥

...కవితా రచన
యల్.సిద్ధూ

# పంచాంగం

మాసం : జ్యేష్ఠ; తిథి : చవితి ఉ.9.32;
పుష్యమి రా.9.08; ఉ.వ.6.02ల 7.33.

శుక్రవారం
07-06 -2019

**మేషం :** విద్యార్థులకు దూర ప్రాంతాల్లో ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి. నిరుద్యోగులు భేషజాలకు పోకుండా ఏ చిన్న అవకాశం దొరికినా సద్వినియోగం చేసుకోవటం మంచిది. వృత్తుల వారికి అన్ని విధాలా కలిసిరాగలదు. **వృషభం :** వైద్యులకు శస్త్రచికిత్స చేయు నపుడు మెళుకువ అవసరం. కాంట్రాక్టర్లు, బిల్డర్లకు నిర్మాణ పనులలో ఊహించని చికాకులెదుర్కోవలసి వస్తుంది. **మిధునం :** భాగస్వామికుల మధ్య కొత్త విషయాలు చర్చకు వస్తాయి. లీజు, ఏజెన్సీలు, నూతన కాంట్రాక్టులు అను కూలిస్తాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో భంగపాటు తప్పదు. మిత్రులను కలుసుకుంటారు. **కర్కాటకం :** కోర్టు వ్యవహారాలు, ఆస్తి పంపకాలు ఒక కొలిక్కి వస్తాయి. వ్యాపారాల్లో పెరిగిన పోటీని తట్టుకోవటానికి బాగా శ్రమించాలి. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం :** ఉమ్మడి, ఆర్థిక విషయాల్లో ఏకాగ్రత అవసరం. సాంఘిక, సాంస్కృతిక, సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రభుత్వ కార్యా లయాల్లో మీ పనుల సాను కూలతకు పలుమార్లు తిరగ వలసి ఉంటుంది. బ్యాంకు నుంచి పెద్దమొత్తంలో నగదు డ్రా చేసే విషయంలో జాగ్రత్త అవసరం. పాత వస్తువులను కొంటే ఇబ్బందులు తప్పవు. **కన్య :** మీ సమర్థతపై ఎదుటి వారికి విశ్వాసం ఏర్పడు తుంది. కొబ్బరి, పండ్ల, పూల, కూరగాయల వ్యాపారులకు సంతృప్తి, పురోభివృద్ధి. దుబారా ఖర్చులు అధి కం. **తుల :** ఒకానొక సందర్భంలో మిత్రుల తీరు నిరు త్సాహం కలిగి స్తుంది. **వృశ్చికం :**బంధువుల రాక వల్ల మీరు కొంత అసౌకర్యా నికి లోన వుతారు. **ధనుస్సు :** ధనం ఏ కొంతైనా నిల్వ చేయటం వల్ల సంతృప్తి కాన వస్తుంది. ఉపాధ్యాయులు విశ్రాంతికై చేయు యత్నాలు వాయిదా పడతాయి. **మకరం :**మీ సంతానం అత్యుత్సాహాన్ని అదుపులో ఉంచటం మంచిది. స్త్రీలకు పనివారితో ఒత్తిడి, చికాకులు తప్పవు. **కుంభం :** రాజకీయాలలో వారికి ప్రత్యర్థులు పెరుగు తున్నారు అని గమనించండి. **మీనం :** ఉపాధ్యాయులకు అద నపు బాధ్యతలు, పనిభారం వంటి చికాకులు తప్పవు. స్త్రీలపై శకునాలు, చుట్టు పక్కల వారి వ్యాఖ్యలు తీవ్ర ప్రభావం చూపుతాయి.



# గోవుల్లు తెల్లన.. గోధూళి ఎర్రన..

# సంకీర్తన

### ఆవులోని ఔషధ గుణగణాలు

అటామిక్ రేడియేషన్ నుంచి రక్షణ పొందగల సర్వాధిక శక్తి ఆవు పాలలో వుందని రష్యా శాస్త్రవేత్త శిరోవిచ్ ఆనాడే గుర్తించాడు. పారవేసిన పదార్థాలు ఆవులు తిన్నప్పటికీ వాటి పాలు స్వచ్ఛమైనవిగా ఉంటాయి.

ఇండ్లల్లో వాకిళ్లను ఆవుపేడతో అలికితే వారు రేడియో ధార్మిక కిరణాల నుంచి సురక్షితంగా ఉంటారు. పాలు తాగితే హృదయ సంబంధరోగాలు దూరమవుతాయి. అదేవిధంగా శరీరంలోని చురుకు దనాన్ని కలిగిస్తాయి.

జ్ఞాపకశక్తికి ఆవు శ్రేష్ఠమైనది. ఆవు నెయ్యిని వేడి చేస్తే దానివల్ల వచ్చే పొగ వాతావరణ కాలుష్య రహితం చేస్తుంది. నెయ్యితో యజ్ఞయాగాదులు నిర్వహిస్తే రేడియో ధార్మిక కిరణాల నుంచి రక్షణ అభిస్తుంది.

ఆవు దాని సంతతి వినిపించే శబ్దాలతో మానవుల్లోని మానసిక వికారాలు నిర్మూలమవు తాయి. ఆవు పేడలో కలరా వ్యాధిలోని క్రిములను నాశనం చేయగల లక్షణాలు ఉన్నాయని ప్రముఖ వైద్యులు పరిశోధనలో తెలిపారు.

క్షయ రోగులను కొద్ది రోజులు గోశాలలో ఉంచితే ఆవు పేడ, ఆవు మూత్రం యొక్క వాసనలకు క్షయ రోగం నాశనమవుతుంది. ఒక తులం నెయ్యితో యజ్ఞం నిర్వహిస్తే ఒక టన్ను ఆక్సిజన్ పెరుగుతుంది.

పశువధశాలల వల్ల భూకంపాలు సంభవిస్తా యని పూర్వీకులు పేర్కొన్నారు.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2560004

# పెద్దాపురంలో భారీ వర్షం

## స్తంభించిన జనజీవనం

పెద్దాపురం : గురువారం ఉదయం నుండి ఆకాశం మేఘాలతో నిండి నిశ్శబ్ధ వాతావరణం ఏర్పడంతో వాతావరణం చల్లగా ఉన్నప్పటికి, ఈ నిశ్శబ్ధం వలన భారీ వర్షం రావచ్చునన్న ఆలోచనలో పట్టణ ప్రజలు నిరీక్షణలో ఉన్నారు. అనుకున్నట్లే మధ్యాహ్నం 1 గంట ప్రాంతంలో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం, కుంభవృష్టి తలపించే విధంగా ఒక్కసారిగా రావడంతో, ఎక్కడి ప్రజలు అక్కడే ఆశ్రయం పొందవలసి వచ్చినది. ఒక గంట, 20 ని॥లు ఏకధాటిగా కురిసిన ఈ వర్షానికి పెద్దాపురం పట్టణంలో కొన్ని ప్రాంతాలు రోడ్ల జలమయం అయ్యాయి. మురికి కాలువలు పొంగి రోడ్లుపైకి రావడంతో రోడ్లు మురికిమయమైనాయి. దీనికి తోడు మెరుపులు వచ్చి ఎక్కువ శబ్ధంతో ఉరమడంతో, పిడుగులు పడే అవకాశం ఉన్నదన్న అనుమానం ప్రజలు వ్యక్తం చేశారు.

అయితే వర్షం తగ్గాక పెద్దాపురం పట్టణంలో కొన్ని ప్రాంతాలు రహదారులు దుర్గంథంగా మారి, ప్రజలు పట్టణంలో తిరగడానికి ఇబ్బందులు పడ్డారు. ఎంత తీవ్రమైన వర్షం కురిసినప్పటికి 15 నిముషాలలో పట్టణంలో గల వర్షపునీరు మొత్తం దిగువ ప్రాంతానికి వెళ్ళిపోవడంతో, పట్టణానికి వరద ప్రమాదం లేదన్నది పర్వ విధితం. ఈ వర్షం వలన ముందుగానే రుతుపవనాలు తాకిడి ఆంధ్రలో ప్రవేశించి ఉండవచ్చునని ప్రజలు భావిస్తున్నారు.

# మొక్కలు నాటుదాం-పర్యావరణాన్నిపరిరక్షిద్దాం

## పరవాడ మాజీ సర్పంచ్ చుక్కా



పరవాడ: మండల కేంద్రమైన పరవాడ సతబయలగల ఇటీవల లుఫిన్ పార్మఅర్ధిక సహయంతో పార్క్ ను ఏర్పాటు చేసారు. ఈపార్క్ లో ఇరువైపులా లుఫిన్ పార్మకంపెనీ వారుసౌజన్యంతో మెక్కలు నాటారు. ఈకార్యక్రమానికిముఖ్యఅతిథిగా పరవాడ తాజా మాజీసర్పంచ్ వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్కరాము నాయుడు, లుఫిన్ పార్మకంపెనీ జనరల్ మేనజర్ దేముడుబాబు హాజరై వీళ్ళుచేతులుమీదగా మొక్కలు నాటేకార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరము చుక్కరామునాయుడు మాట్లడుతూ మొక్కలు నాటడము ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించవచ్చుఅని అన్నారు. పరవాడలో ఇంతటి చక్కటి పార్క్ ను ఏర్పాటు చేసి నందుకు గాను లుఫిన్ కంపెనీవారికి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అర్జున్, రొంగలి అప్పారావు, గండి ఈశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీహరిరాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు



ములగాడ : స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరి రాజు జన్మదిన వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు గురువారం స్థానిక 48 వ వార్డు పరిధిలో గల తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీహరిరాజు 48వ జన్మదిన వేడుకల్లో ముందుగా శ్రీహరిరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి శ్రీహరిరాజు ఎన్నో సేవలు అందించారని తెలుగు యువత అధ్యక్షులుగా ఈ ప్రాంతంలో యువకులను తెలుగు దేశానికి సేవలు అందించే విధంగా ముందుకు తీసుకుని వెళ్లారని ఆయన ప్రస్తుతం మన ముందు లేకపోవడం చాలా బాధాకర విషయం అని ఆయన అన్నారు అనంతరం ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సుమారు 150 మంది తెలుగుదేశం కార్యకర్తలుఅభిమానులు యువకులు రక్తదానం చేశారు దీంతోపాటు శ్రీహరిరాజు తల్లి అయినటువంటి కొత్తపల్లి ప్రభావతి ఆధ్వర్యంలో గణబాబు చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు అధ్యక్షులు వంశీ కిషోర్ యాదవ్ కోరాడ శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి సూర్యనారాయణ తెలుగు యువత రామ్మోహన్ నాయుడు పొట్టి మూర్తి గల్లా చిన్న రేవల్ల సత్యనారాయణ ఉరుకుటి మురళి దున్న ప్రతాప్ పాసి చిన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన - డీఈవో సాయిరాం

శ్రీకాకుళం : ప్రభుత్వ పాఠశాలల్లోనే ఉత్తమ బోధన సాధ్య మని డీఈవో సాయిరాం అన్నారు. ఆమదాలవలసలో యంగ్ ఇండియా సేవా సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతిలో 10కి10 పాయింట్లు తెచ్చుకున్నవారికి బంగారు పతకాలను అందించే కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తీర్ణతా శాతం పెరుగుతున్నట్లు తెలిపారు. పభుత్వ పాఠశాలల్లో 10కి10 పాయింట్లు వచ్చిన 15 మంది విద్యార్థులు ఆమదాలవలస ప్రముఖ వైద్యులు డాక్టర్ పి.తాతయ్యలు వితరణగా ఇచ్చిన బంగారు పతకాలతో పాటు కొంత నగదును విద్యార్థులకు అందించి అభినందించారు.

# పోర్టు కాలుష్యంపై చైతన్య స్రవంతి ఆందోళన



విశాఖపట్నం : పోర్టుట్రస్ట్ వెదజల్లుతున్న కాలు ష్యంపై చైతన్యస్రవంతి స్వచ్ఛంద సేవాసంస్థ ఆందోళన వ్యక్తపరిచింది. రోజురోజుకు పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించాలని కోరుతూ గురువారం చైతన్య స్రవంతి స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షురాలు డాక్టర్ షిరీన్ రహమాన్, కార్యదర్శి అశోక కుమారిలు పోర్టు డిప్యూటీ ఛైర్మన్ హరనాథ్‌కు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు. 2018లో పోర్టు కాలుష్యం స్థిరంగా ఉన్నప్పటికీ ఆ తరువాత పరిణామాలను పరిశీలిస్తే వాస్తవంగా నేషనల్ యాంబియంట్ ఎయిర్ క్వాలిటీ పీఎం 10 ప్రకారం 60 మైక్రో గ్రామ్స్ పెర్ లీటర్ ఉండాలి. ప్రస్తుతం అది వందకు పైనే ఉంది. గాలిలో కాలుష్యం ఎక్కువగా ఉండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. జ్ఞానాపురం ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌తో పాటు పరిసర ప్రాంతాల్లో కాలుష్యం గాలికి కొట్టుకొస్తోంది. పొదలపై కాలుష్య రేణువులు పేరుకు పోతున్నాయి. రోడ్ల పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. పాత బస్తీలోని ఇళ్లల్లోకి కాలుష్యం చొచ్చుకుపోతోంది. ప్రతీ రోజు ఉదయం ఇళ్లను పరిశీలిస్తే ఫ్లోర్స్‌పై కాలుష్యం తేలియాడుతోంది. నైరుతి గాలుల నేపథ్యంలో ఇది మరింత అధికంగా ఉంటోంది. కాలుష్య ప్రభా విత ప్రాంతాలు, ఏ స్థాయిలో కాలుష్యం పేరుకుపోతోంది వంటి వివరాలను ఫోటోలతో సహా డిప్యూటీ ఛైర్మన్‌కు వివరించారు. కోపోలిమర్ కెమికల్ స్ప్రే చేస్తే కాలుష్యం తగ్గే అవకాశం ఉంటుందని డాక్టర్ షిరీన్ రహమాన్ చెప్పారు. కాలుష్య నియం త్రణకు చేపట్టాల్సిన చర్యలపై గ్లోబల్ టెండర్ కాంట్రాక్టు ఇవ్వనున్నట్లు డిప్యూటీ ఛైర్మన్ హరనాథ్ తెలిపారు. ప్రతీరోజు నీటిని స్ప్రిక్లింగ్ చేస్తున్నామని వివరించారు. కాలుష్యం వల్ల కలిగే నష్టాలు తమకు తెలియనివి కావని ముఖ్యంగా చైతన్యస్రవంతి ఈ విషయమై ముందుకు రావడం ముదావహమని తెలిపారు. చావులమదుం, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, ఇతర అంతర్గత రహదారులపై కాలుష్యం పేరుకుపోతున్న నేపథ్యంలో ప్రతీరోజు స్వీపింగ్ మిషన్ల ద్వారా వాటిని తొలగిస్తున్నామని వెల్లడించారు. కాలుష్య నియం త్రణా చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపడుతున్నామని ప్రజారోగ్యం విషయమై రాజీ పడేది లేదని స్పష్టం చేశారు. డాక్టర్ షిరీన్ రహమాన్ మాట్లాడుతూ కాలుష్యం వల్ల ఉదర కోశ, కాలుష్య సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయని ఇది ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తపరిచారు. వాయు కాలు ష్యాన్ని నియంత్రించేందుకు పోర్టు మరిన్ని గట్టి చర్యలు చేపట్టాలని కోరారు.

# సిఆర్‌పిఎఫ్ చొరవతో బాలికకు నష్టపరిహారం అందజేత



విశాఖపట్నం : నగరంలోని కైలాసపురంనకు చెందిన కె.లహరిక అనే 14 ఏళ్ళ బాలిక 2017 డిసెంబర్ 29న విద్యుత్ ప్రమాదంలో ఎక్కువశాతం కాలిపోయి కెజిహెచ్‌లో చికిత్స పొందిన విషయం తెలిసిందే. ఈ బాలిక తండ్రి కె.శ్రీనివాసరావు ప్రైవేట్ ఉద్యోగిగా ఉండడంతో పాటు, ఆదాయ పరిస్థితి అంతంతమాత్రం ఉన్న విషయాన్ని అప్పట్లో చైల్డ్‌రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ గొండు శీతారాం నేతృ త్వంలో ఫోరం సభ్యులు ఎపిఇపిడిసియల్ సిఎండి దృష్టికి, అలాగే ఎపిఇపిడిసియల్ సిజి ఆర్ఎఫ్, ఛైర్‌పర్సన్ న్యాయమూర్తి డి.ధర్మారావుల దృష్టికి తీసుకువెళ్ళి అమ్మాయికి భరోసా నిచ్చేలా నష్ట పరిహారం చెల్లించాలని పలు దఫాలుగా విన్న వించడం అధికారులతో చర్చించడంతో యాజ మాన్యం స్పందించింది. దీనికి అను గుణంగా సీతమ్మధార ఎపిఇపి డిసియల్ ప్రధాన కార్యాలయంలో గురువారం సంస్థ సిఎండి కె.రాజ బాపయ్య, విద్యుత్ వినియోగదారుల పరిష్కార వేదిక ఛైర్‌పర్సన్ న్యాయమూర్తి డి.ధర్మారావుల చేతుల మీదుగా బాలికకు, ఆమె తండ్రికి రూ.3లక్షల 10వేల రూపాయల చెక్‌ను ఆర్థిక సహాయం అంద జేశారు. అనంతరం ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు గొండు శీతారాం మాట్లాడుతూ తమ పోరాట పటిమ, ఎపిఇపి డిసిఎల్ అధికారుల చొరవ, బాలిక తల్లిదండ్రుల తోడ్పాటు తోనే తాము ఈ నష్టపరిహారాన్ని సాధించగలిగామన్నారు. బాలిక అంగ వైకల్యం దృష్ట్యా 18 ఏళ్ళు నిండాక, సంస్థలో ఉపాధి కల్పించేలా తమవంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో ఫోరం రాష్ట్ర కార్యవర్గసభ్యురాలు బి.శకుంతల, డా.రమేష్‌బాబు, కె.ఎల్లయ్య, పి.శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆచార్య చంద్రమౌళికు ఘన సన్మానం



విశాఖ సిటీ: ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ ఫిజిక్స్ విభాగ ఆచార్యులు కె. చంద్రమౌళికు గురువారం ఘన సన్మానం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఏయూ మాజీ వీసీలు జి యస్ యన్. రాజు, కె.వి రమణలు మాట్లా డుతూ చంద్రమౌళి విద్యార్థుల అభి వృద్ధికి చూపించిన అకుంటిత దీక్షను కొనియాడారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏయూ విసి జి. నాగేశ్వరరావు మాట్లా డుతూ పరి శోధన రంగంలో ఆచార్య చంద్రమౌళి చేసిన కృషిని కొనియాడారు. అనంతరం ఆచార్య చంద్రమౌళి మాట్లాడుతూ తనకు ఇంత చక్కటి గౌరవం ఇచ్చిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మాధవ్, ఆచార్య అల్లం అప్పారావు, చంద్రమౌళి శిష్య బృందం తది తరులు పాల్గొని పుష్పగుచ్ఛాలతో చంద్రమౌళి దంపతులను ఘనంగా సన్మానించారు.

# మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాల రాజీనామా



పెద్దాపురం : పెద్దాపురం మార్కెట్ కమిటీ ఛైర్మన్ ముత్యాల వీరభద్రరావు (రాజబ్బాయి) తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి స్వర్గీయ యన్‌టిఆర్‌తోను, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోను కలిసి పార్టీ కొరకు శ్రమించిన సీనియర్ కార్యకర్త అయిన ముత్యాల ఇటీవల తెలుగుదేశం ఘోరంగా ఓటమి పాలు కావడంతో దానికి నిరసనగా తన నామినేటెడ్ పదవికి రాజీనామా చేస్తున్నట్లు రాజ బ్బాయి తెలిపారు. త్వరలో భవిష్యత్ కార్యక్రమము తెలియజేయగలనని ముత్యాల తెలిపారు.

# ఎన్టీపీసీ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం



పరవాడ : ఎన్టీపిసిఅద్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం బుదవారము ఘనంగా జరిగాయి. ప్రతిసంవత్సరము లాగా ఈసంవత్సరముకూడాప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఉద్యోగులు, దీపాంజలినగర్ వాసులు బాలికాసాధకారత మిషన్ సభ్యులు అంతాకలిసి బాల భారతి పాఠశాలలో ప్రపంచపర్యావరణ దినోత్సవాన్ని ఉత్సహంగా జరిపారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా చీఫ్ జనరల్ మేనజర్ వి.సుదర్శన్ బాబు, ఒఅండ్ ఎమ్ జనరల్ మేనజర్ ఎ.సి.సాహు, బాలభారతి స్కూల్ ప్రిన్సిపాల్ పద్మజ తదితరులు పాల్గోన్నారు. ఈ సందర్భంగా పాఠశాల అవరణంలో సాముహిక నేత్రత్వంలో మొక్కలు నాటారు.చీఫ్ జనరల్ మేనజర్ వి.సుదర్శన్ బాబు అద్వర్యంలో గ్రీన్ వాక్ పర్యావరణనినాదాలుతో నిర్వహించారు. ప్రపంచపర్యావరణదినోత్సవం సందర్భంగా డైరక్టర్ అపరేషన్ సందేశాన్ని అందరికీ తెలియపరిచారు.స్వచ్ఛమైన గాలి-రేపటికోసం అనే నినాదాలుతోవాహనదారులుకు ఉచితవాహన కాలుష్య తనిఖీకేంంద్రాన్ని ప్రాభించారు.ఈసందర్భంగా ఈనెల అంతా వివిద కార్యక్రమాలువిద్యార్దులుకు చేపట్టుందుకు ప్రణాళికను చేపట్టామను తెలిపారు.ఈకార్యక్రమంలో పిఅర్వో మల్లయ్య అదికార్లు,ఉద్యోగస్తులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు రంగం సిద్ధం

## ఎంపీడీవో ఉమామహేశ్వరరావు



పెద్దాపురం : త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సమయం ఆసన్న మైన నేపథ్యంలో పెద్దాపురం మండ లంలో గల 23 పంచాయితీలకు ఎన్నిక లకు రంగం సిద్ధం చేసినట్లు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. గురు వారం ఉదయం విలేకర్లతో మాట్లా డుతూ మండలంలో గల 23 గ్రామాలలో పర్యటించి ఓటర్ల జాబితాను తయారుచేసినట్లు తెలిపారు. వీటిలో మొత్తం 35,010 జనరల్ ఓటర్లు, 10407 బీసీ ఓటర్లు, 10,663 ఎస్సీ ఓటర్లు, 103 ఎస్టీ ఓటర్లుగా గుర్తించడం జరిగిందని, మొత్తం ఓటర్ల సంఖ్య 56,183గా గుర్తించబడినదని ఉమామహేశ్వరరావు తెలిపారు. వీరిలో పురుషులు 28,484 మంది, స్త్రీలు 27690 మంది, ఇతరులు 9 మంది గుర్తించడం జరిగినదని, మొత్తం 254 వార్డులలో ఎన్నికల నిర్వహణ జరుగునని తెలిపారు. ఈనెల 20వతేదీ తరువాత ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం పోలింగ్ స్టేషన్లను నిర్ణయించడం జరుగునని, ప్రస్తుతం ఎన్నికల నిర్వ హణకు గ్రామాలలో పోలింగ్ స్టేషన్లు పరిశీలన జరుగుచున్నదని ఎంపీడీవో ఉమామహేశ్వరరావు తెలిపారు. ఈ సమావేశంలో ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.




జివియంసి ఎదురుగా గల మహాత్మాగాంధీ విగ్రహం వద్ద 'ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం పురస్కరించుకుని ఐఎస్‌సియుఎఫ్ ఆధ్వర్యంలో పర్యావరణంపై అవగాహన ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ నిర్వాహకులు, సభ్యులు ఎన్.బి.మూర్తి, రాం ప్రభు, విజ్ఞానంద్, డీన్, ఎస్పీ ప్రసాద్‌రావు, హేమలత, పైడిరాజు, కుమార్ రాజా, మహేష్ తదితరులు హాజరై పరిశ్రమల వాతావరణ కాలుష్య నివారణకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని, ప్లాస్టిక్ వాడకం నిషేధించాలని, విరివిగా మొక్కలు పెంచాలని డిమాండ్ చేస్తూ మాట్లాడారు. ఈ ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమం ఐఎస్‌సియుఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగినది.



స్థానిక ఇందిరా ప్రియదర్శిని మున్సిపల్ స్టేడియంలో రాంబో పవర్ కిక్ బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జివియంసి వారి ఆర్థిక సహాయంతో స్పోర్ట్స్ డైరెక్టర్ శ్రీనివాసరావు, అప్పలరాజు వారి ప్రోత్సాహంలో మే 17వతేదీ నుండి జూన్ 8వతేదీ వరకు ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో కిక్ బాక్సింగ్ వేసవి శిక్షణ శిబిరం నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో రాంబో క్లబ్ కోచ్ రాంబో కనకరాజు, వై.శివాజీ, శ్రీరామ్, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే ధ్యేయం



శ్రీకాకుళం : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారమే శ్రామిక కాంగ్రెస్ యూనియన్ ధ్యేయమని ఆ సంఘం జోనల్ అధ్యక్షులు సంపత్ అన్నారు. ఆమదాలవలసలోని శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్ శ్రామిక కాంగ్రెస్ యూనియన్ నాయకులు నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి కార్మికు లంతా సంఘటితంగా పోరాడాలని కోరారు. ఈ సమావేశంలో వర్కింగ్ అధ్యక్షులు (సెంట్రల్) తమ్మినేని నర్సింగరావు, అడిషనల్ కార్యదర్శి రామకృష్ణ, ఆమదాలవలస శాఖ అధ్యక్షులు నాగేశ్వర రావు, నాయకులు జగన్నాధం నాయుడు, ఎం.సూర్యం, సత్య మూర్తి, దంతేశ్వరరావు, అనీల్‌చంద్ర, శ్రీనివాసరావు, ఎల్.వి.శ్రీని వాసరావు, ఈశ్వరరావు, కృష్ణారావు, భీమారావులతో పాటు కార్మిక సంఘ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# పంపిణీకి సిద్ధంగా 1.5 లక్షల మొక్కలు

నరసన్నపేట : రానున్న సీజన్‌లో పంపిణీ చేసేందుకు 1.5 లక్షల మొక్కలను సిద్ధం చేస్తున్నామని టెక్కలి రేంజి అటవీశాఖాధికారి పి.వి.శాస్త్రి తెలిపారు. నడగాంలో ఆయన మాట్లాడుతూ తామరా పల్లి, నిమ్మాడ, లక్ష్మీపురం నర్సరీల్లో 50వేలు చొప్పునా పెద్ద సంచుల్లో మొక్కలు ఆరోగ్యవంతంగా పెరుగుతున్నాయని తెలిపారు. ఆగ్రో ప్రోజక్టు పథకం ద్వారా ప్రభుత్వం బీసీ, ఎస్టీ, ఎస్సీలకు, చిన్న, సన్నకారు రైతులకు మొక్కలు అందించేందుకు చర్యలు తీసుకుందని, ఈ పథకంలో మొక్కలు ఉచితంగా అందించడంతో పాటు మూడేళ్లు పోషణకు నిధులు అందిస్తుందని తెలిపారు. ఆయనతో పాటు ప్రాంతీయ అధికారిణి అరుణకుమారి ఉన్నారు.

# తెలంగాణలో మన టీచర్ల బదిలీకి ప్రయత్నిస్తా

## వైయస్సార్ సిపి నేత చిన శ్రీను



విజయనగరం: ఆంధ్రప్రాంతానికి చెందిన తెలంగాణా ఉపాధ్యాయులు రాష్ట్ర బదిలీకి సంభందించిన సమస్యను ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) హామీ ఇచ్చారు.ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన సుమారు 350మంది 2000 సం॥ ఉమ్మడి రాష్ట్రంలో డిఎస్సీ ద్వారా ఎంపిక కాబడి తెలంగాణా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నవారు బుధవారము జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త .మజ్జి శ్రీనివాసరావును కలిసి తమ బదిలీ సమస్యను విన్నవించారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉపాధ్యాయులుగా ఎంపికై తెలంగాణాలో విధులు నిర్వహిస్తూ సంవత్సరాలు తరబడి కుటుంబాలకు దూరంగా ఉంటున్నాయని తెలంగాణాలో స్థానికేతర సమస్యతో పాటు పలు నిర్ణయాలు ఫలితంగా మా కుటుంబాలకు గుదిబండగా మారినందున నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పలుమార్లు మొర పెట్టుకున్నప్పటికి మాకు న్యాయం జరగలేదని ఉపాధ్యాయులు మజ్జి శ్రీనివాసరావుకు తెలిపారు. వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో మేము కలసి సమస్యను విన్నవించగా ఆయన సానుకూలంగా స్పందించారని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ సందర్భంగా మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసమస్యల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత నిస్తున్నందున ఆంధ్రప్రాంత తెలంగాణా ఉపాధ్యాయుల బదిలీ సమస్య పాదయాత్ర సమయంలో ఆయన దృష్టికి వచ్చిందని శ్రీనివాసరావు పేర్కొంటూ తప్పకుండా ఈ సమస్యను ముఖ్యమంత్రి పరిశీలిస్తారని, తన వంతు సహకారం కూడా ఉపాధ్యాయులకు ఉంటుందని శ్రీనివాసరావు తెలిపారు. మజ్జి శ్రీనివాసరావును కలిసిన వారిలో తెలంగాణా ఉపాధ్యాయ సంఘాల నాయకులు త్రినాధరావు, రమేష్‌రాజు, శంకర్, వెంకటరమణ, కిషోర్‌కుమార్, మల్లిక , కృష్ణవేణి తదితరులున్నారు.

# కోయిల్స్ పొగతో ప్రమాదం: చిన శ్రీను

విజయనగరం: క్రిములు, కీటకాలు, దోమల నిర్మూలన కొరకు వినియోగించే కోయిల్స్ ద్వారా వెలువడే పొగవలన అనేక రోగాలు సంక్ర మిస్తున్నందున వాటిపై పెస్ట్ కంట్రోల్ సంస్థలు, సామాజిక సేవా సంస్థలు పనిచేయాలని ,ప్రజలులో చైతన్యం కలిగించాలని జిల్లా వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) కోరారు. వరల్డ్ పెస్ట్‌డే సందర్భంగా గురువారం పెస్ట్‌మేనేజ్‌మెంట్సు పెస్ట్ కంట్రోల్ సంస్థలు ఏర్పాటు చేసిన పోస్టరును ఆయన విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల నిర్మూలనకు వినియోగించే రసాయన వస్తువులు నుండి వెలువడే గుండె జబ్బులు, ప్రాణాంతక వ్యాధులు సంక్రమిస్తున్నా యన్నారు. గృహాలలో చేరే క్రిమికీటకాలు మూలంగా ప్రజలు రోగాల బారిన పడుతున్నారన్నారు.కావున క్రిమిసంహారక మందులు గృహాలలో వినియోగంపై ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు.కార్యక్రమంలో పెస్ట్ కంట్రోల్ సంస్థల ప్రతినిధులు పి.జగదీష్ పట్నాయిక్, పి.రేవతి తదితరులు పాల్గొన్నారు.

### ఏపీఐఐసీ ప్యాకేజీ పంపిణీలో కుంభకోణం పై

## ఉన్నత స్థాయి దర్యాప్తు చేయాలి



అచ్యుతాపురం : పూడిమడక మత్స్యకారులకు ప్రభుత్వం మంజూరు చేసిన ఏపీఐఐసీ ప్యాకేజీ పంపిణీలో జరిగిన భారీ కుంభకోణం పై ఉన్నత స్థాయి దర్యాప్తు జరిపి దోషులపై చట్టపరమైన చర్యలు తీసుకొని మత్స్యకారులకు న్యాయం చేయాలని మత్స్యకార నాయుకులు డిమాండ్ చేశారు .గురవారం ఏపీఐఐసీ ప్యాకేజీ పంపిణీలో కుంభకోణం పై దర్యాప్తు చేయాలని మత్స్యకార నాయుకులు తహశీల్దార్ కృష్ణమూర్తికి వినతిపత్రం అందజేశారు .జీవో నెం 68 కు విరుద్ధంగా బాధిత మత్స్యకారులకు నష్టం కలిగిస్తున్న .జీవో నెం 131 ను రద్దు చేసి చర్చలు జరిపి మత్స్యకారులకు న్యాయం చేయాలన్నారు .వినతిపత్రం అందించినవారిలో మత్స్యకార నాయుకులు మాజీ సర్పంచ్ చేపల వెంకటరమణ ,మాజీ ఉప సర్పంచ్ చోడిపల్లి అప్పారావు ,మేరుగు అప్పలనాయుడు ,సూరాడ ధనరాజు ,మేరుగు అప్పలరాజు , వాసుపల్లి అప్పలరాజు ,కోనపల్లి అప్పలరాజు తదితరులు ఉన్నారు.

## ఆయిల్‌పామ్ రైతులకు అండగా ఉంటాం

### యెనిమిరెడ్డి మాలకొండయ్య



కాకినాడ: జాతీయ పామాయిల్ రిసెర్చ్ కమిటీ మెంబర్, భాజాపా తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు యెనిమిరెడ్డి మాలకొండయ్య జిల్లా డిప్యూటీ డైరెక్టర్, హర్టికల్చర్‌ని కలిసి ఆయిల్ ఫామ్ రైతుల గురించి చర్చించారు. అదే విధంగా అన్ని జిల్లాల్లో పర్యటించి అధికారుల తో చర్చించి ఆయా ప్రాంతాల్లో ఉన్న రైతులను కలిసి అక్కడి తోటలలో పర్యటిస్తామన్నారు.. అలాగే ఆయిల్ ఫామ్ పరిశ్రమలను సందర్శించడం జరుగుతుందన్నారు. రైతులకు పరిశ్రమ యాజమాన్యం గిట్టుబాటు ధర ఏవిధంగా అమలు చేస్తున్నారు. రైతులకుఅందాల్సిన సబ్సిడీలు ఏవిధంగా అందుతున్నాయో తెలుసుకుంటామన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆయిల్ ఫామ్ రైతులకు కేంద్రం నుంచి వస్తున్నటువంటి సబ్సిడీ రాయితీలు పూర్తిగా అందిస్తు.... నూతన వంగడాలు పరిశోధన కేంద్రం ద్వారా రైతులకు అందించి, రైతుల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామన్నారు.

# సత్యదేవున్ని దర్శించిన ప్రముఖులు



అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని అనకాపల్లి వైసీపీ ఎమ్మెల్యే జి.అమర్ నాథ్ కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అత్తి.సత్తిబాబు, గంటా. విష్ణు,చామర్తి.కన్నబాబు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా శ్రీ స్వామివార్ని తెలంగాణ అడిషనల్ కమీషనర్ శ్రీమతి కృష్ణవేణి కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ఎమ్మెల్యే సతీష్ ను కలిసిన ఆశా వర్కర్లు జీతాలు పెంపుపై హర్షం



కాట్రేనికోన : కాట్రేనికోన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి ఎం సి కుమారి ఆధ్వర్యంలో గురువారం పలువురు ఆసుప్రతి సిబ్బంది ఆశ వర్కర్స్ కలిసి ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ ను కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి కన్వీనర్ నల్లా నరసింహమూర్తి,మాజీ ఎంపీపీ కొప్పిశెట్టి వామన మూర్తి మండల మహిళ అధ్యక్షురాలు మోకా చంద్ర నాగ రత్నం ఆశ వర్కర్స్ పలువురు తదితరులున్నారు

జీతాలు పెంపు పై హర్షం..

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆశ వర్కర్ల జీతాలు పెంచటం పట్ల కాట్రేనికొన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి ఎం సి కుమారి హర్షం వ్యక్తం చేశారు. గత ఏడాది జగన్ పాదయాత్రలో ఆశ వర్కర్ల జీతాలు మూడు వేల రూపాయల నుండి పది వేల రూపాయల వరకు పెంచుతానని ఇచ్చిన హామీని జగన్ ముఖ్యమంత్రి కాగానే హామీని నిలబెట్టుకున్నారని చంద్ర కుమారీ కొనియాడారు .ఈ సందర్భంగా కాట్రేనికొన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద గురువారం ఆశ వర్కర్ యూనియన్ సమావేశం జరిగింది దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు .తండ్రి లాగే ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడంలో జగన్ తండ్రికి తగ్గ తనయుడిగా ఉన్నారని మండల వైఎస్ఆర్ సీపీ కన్వీనర్ నల్లా నరసింహా మూర్తి పేర్కొన్నారు . అలాగే ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసే దిశగా ముఖ్యమంత్రి జగన్ చర్యలు తీసుకుంటున్నారని మండల మహిళ అధ్యక్షురాలు మోకా చంద్ర నాగ రత్నం పేర్కొన్నారు ఆనందోత్సాహంతో ఆశ వర్కర్లు కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు .ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ఆశ వర్కర్స్ వైద్య సిబ్బంది పలువురున్నారు.

# కర్ణాటక రాష్ట్రానికి సింహాద్రినాధుని ప్రచార రథం



సింహాచలం : శ్రీ సింహాద్రినాధుని ప్రచార రథం హిందూ ధర్మం ప్రచారంలో భాగంగా కర్ణాటక రాష్ట్రం కోలార్ జిల్లా శ్రీనివాసపురం నగరంలో కర్ణాటక జన్మభూమి ట్రస్ట్ ఆధ్వర్యంలో 8 వ తేదీన రాత్రి తిరువీధి ఉత్సవం 9 వ తేదీ ఉదయం 9 గం లకు స్వామివారి కళ్యాణం నిర్వహించనున్న నేపథ్యంలో గురువారం వాహనానికి దేవస్థానం ఏఈఓ ఎంవీ .కృష్ణమాచార్యులు డి ఈ ఓ రాంబాబు ఇతర సిబ్బంది వాహనానికి పూజలుచేసి కొబ్బరికాయకొట్టి వాహనాన్ని పంపారు . వాహనంతో పాటుగా అర్చకస్వాములు మరియు ఏ ఈ ఓ పులిరాంబాబు ఉప ప్రధానఅర్చకులు కరి సీతారామ్ ఆచార్యులు ఇతర వైధికసిబ్బంధి ఈ కార్యక్రమంలో పాల్గొననున్నారు

## సత్యదేవున్ని దర్శించిన ఎమ్మెల్యే కన్నబాబు



అన్నవరం...... తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని కాకినాడ వైసీపీ రూరల్ ఎమ్మెల్యే కురసాల.కన్నబాబు కుటుంబ సమేతముగా శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ మర్యాదలతో ఆలయ అధికారులు ఏసి ఈరంకి.జగన్నాధరావు,పిఆర్వో తులా.రాముడు ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేదపండితులు వేద ఆశీస్సులు అందజేసి శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంటరీ వైసీపీ ఎస్సీ సెల్ విభాగం అధ్యక్షుడు శెట్టిబత్తుల.కుమార్ రాజా,కొండపల్లి. అప్పారావు,బిఎస్వీ. ప్రసాద్,స్దానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అప్పన్న అన్నప్రసాదానికి లక్ష విరాళం



సింహాచలం :శ్రీ వరాహలక్ష్మీనారసింహస్వామి వారికి విశాఖపట్నం గాజువాక సనత్ నగర్ ప్రాంతానికి చెందిన పేరం రామకృష్ణారెడ్డి 1లక్ష 116 రూపాయలను కుటుంబసమేతంగా స్వామివారి అన్నప్రసాదానికి అందజేశారు. ఈ చెక్ ను అప్పన్నధర్శనం.అనంతరం ఆలయ సూపెర్డెంట్ రెజేంద్ర గారికి అందజేయటం జరిగింది

# నూడిల్స్ శ్రీను హత్య కేసులో ఐదుగురు అరెస్టు...

### – 48 గంటల్లో హత్య కేసు ఛేదించిన పోలీసులు

### – వ్యక్తిగత కక్షలే హత్యకు దారి తీసాయి ...



చోడవరం : పట్టణంలో ఈ నెల 4వ తేది రాత్రి జరిగిన మండే వెంకట అప్పారావు అలియాస్ నూడిల్స్ శ్రీను హత్య కేసులో ఇప్పటివరకు ఐదుగుర్ని అరెష్టు చేసినట్లు అనకాపల్లి డీఎస్పీ ఎస్.వి.ఎస్.ప్రసాదరావు తెలియజేసారు. ఈ మేరకు గురువారం సర్కిల్ సి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో డీఎస్పీ ప్రసాదరావు మాట్లాడుతూ హతుడు శ్రీనుపై గల వ్యక్తిగత కక్ష్యల కారణంగా పట్టణానికి చెంది కొసం నాగేశ్వరరావు అనే వ్యాపారి ఆధ్వర్యంలో కొంతమంది దుండగులు దాడిచేసి హతమార్చినట్లు తెలియజేసారు. 2013 నుండి నూడిల్స్, సాస్ తయారీ తదితర వ్యాపార లావాదేవీల్లో హతుడు శ్రీను, నాగేశ్వరరావుల మధ్య తగాదాలు జరుగుతుండేవన్నారు. నాగేశ్వరరావు దుకాణాలు, జీవనోపాధిపైన తరచూ ఎదురుదాడులు చేస్తుండేవాడన్నారు. అలాగే ఆహార తనిఖీ అధికారులు, ఇతర ప్రభుత్వ అధికారులతో తరచూ దాడులు చేయిస్తుండే వాడని తెలిపారు. నాగేశ్వరరావుపై చర్యలు తీసుకోవడం ఆలస్యమైతే తరచూ సమాచార హక్కు చట్టం ప్రకారం ఉన్నతాధికారులను ఆశ్రయించి స్దానిక అధికారులపై ఒత్తిడి చేసేవాడని తెలిపారు. చిరు వ్యాపారం, జీవనోపాధి, వ్యక్తిగత ఆస్థులపైన ఏదో ఒక కారణంతో అధికారులతో దాడులు చేస్తూ తన జీవనోపాధికి సుమారు ఆరేళ్ల బట్టి హతుడు నూడిల్స్ శ్రీను అడ్డు తగులుతూ నరకం చూపించేవాడని నాగేశ్వరరావు తెలియజేసాడన్నారు. నూడిల్స్ శ్రీను వేధింపులపై జన్నవరానికి చెందిన తన అన్న కొడుకు మణికంఠకు తరచూ తెలియజేస్తుండేవాడని, అదే క్రమంలో మణికంఠ స్నేహితుడు పవన్ వారి స్నేహితులు అప్పారావు, గోపాల్‌లు కలసి శ్రీను హత్యకు వారం రోజులు ముంగా పథక రచన చేసినట్లు పోలీసులు వద్ద ఒప్పుకున్నారు. నూడిల్స్ శ్రీను హత్యకు నేరస్థులతో రూ.2 లక్షలకు ఒప్పందం కుదుర్చుకున్న కొసం నాగేశ్వరరావు అడ్వాన్సుగా రూ.30,000లు ఇచ్చి, చోడవరం-గవరవరం మధ్యలో పార్టీ ఇచ్చి, హత్యాస్థలానికి తన కారులో తీసుకువచ్చి, హత్యానంతరం నేరస్థులను తన కారులోనే తప్పించాడన్నారు. కారుకు నెంబరు ప్లేటు మార్చి జాగ్రత్తపడ్డారన్నారు.

హతుడు నూడిల్స్ శ్రీను, తనతో సహజీవనం సాగిస్తున్న పద్మతో కలసి లక్ష్మీపురం రోడ్డులోని ద్వారకానగరం సమీపంలోని తన ఇంటి నుండి మంగళవారం రాత్రి (ఈ నెల 4న రాత్రి 8 గంటల సమయంలో) తిరిగి వస్తుండగా ఓ పథకం ప్రకారం మోటారు సైకిల్ షాకబ్ జోకర్స్ రాడ్‌తో దుండగులు శ్రీనును హతమార్చారని తెలియజేసారు. అయితే ఇక్కడ ట్విష్ట్ ఏమిటంటే అసలు హంతకులు మరో ఇద్దరు ఇంకా దొరకవలసి ఉందని డీఎస్పీ ప్రసాదరావు తెలియజేసారు.

వ్యక్తిగత కక్ష్యలతో హత్యాయత్నానికి పాల్పడిన వీరిపై ఐపిసి 302, 120బి, 201 చట్టప్రకారం కేసులు నమోదు చేసామన్నారు. నిందితులను కోర్టులో హాజరుపరుస్తామని తెలిపారు. ఈ కేసును అతి తక్కువ సమయంలో ఛేదించిన పోలీసు టీంకు అభినందనలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి సి.ఐ వై.శ్రీనివాసరావు, స్టేషన్ ఎస్సై డి.లక్ష్మీనారాయణ, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాత కక్షలతో హత్యాయత్నం

## ఐదుగురు నిందితులను అరెస్టు



కాకినాడ : మే నెల 28వ తారీఖున కాకినాడలో జరిగిన దాడి ,హత్యాయత్నం కేసును పోలీసులు ఛేదించారు. ఐదుగురు నిందితులను అరెస్టు చేశారు. పాత కక్షలే హత్యాయత్నానికి కారణం అని తేల్చేశారు. ఈ మేరకు త్రీ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాసరావు పత్రికలకు వివరాలందించారు. ఉప్పాడ కొత్తపల్లి మండలం లోని నాగుల పల్లి గ్రామానికి చెంది ,కాకినాడ లో నివాసం ఉంటున్న గుర్రాల చిరంజీవి కుమార్ అనే వ్యక్తిపై మే నెల 28వ తేదీన గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేసి గాయపరిచారు. దాడి, హత్యాయత్నం కేసు కింద నమోదు చేసిన పోలీసులు జరిపిన పరిశోధనలో ఐదుగురు వ్యక్తులు ముద్దాయిగా దొరికారు.నాగులాపల్లి గ్రామానికి చెందిన సాధనాలు పల్లి వాణి రావు, సన్నిబోయిన దొంగ బ్బాయి అనే వ్యక్తులకు ....అదే గ్రామానికి చెందిన ,కాకినాడలో నివసిస్తున్న గుర్రాల చిరంజీవి కుమార్ కు పాత కక్షలు ఉన్న నేపథ్యంలో ఈ దాడి జరిగినట్టు పోలీసులు స్పష్టం చేశారు.అందుకు నాగుల పల్లి కి చెందిన ఆ ఇద్దరు( సాధనాలు పల్లి వాణి రావు, సన్నిబోయిన దొంగ బ్బాయి) ....కాకినాడకు చెందిన ముమ్మిడి దుర్గా ప్రసాద్, ఎలిపే మేఘశ్యామ్, జక్కి శ్రీనివాసరావు అనే వ్యక్తులను పురమాయించి చిరంజీవి పై దాడి చేయించారని పోలీసులు తెలిపారు.త్రీటౌన్ ఎస్ ఐ ఎం .ఏసుబాబు, రమేష్ బాబు ,వన్ టౌన్ ఎస్ఐ అప్పన్న ....టీం గా ఏర్పడి ఈ కేసును పరిష్కరించి నట్టు సిఐ శ్రీనివాసరావు తెలిపారు. నిందితులను కోర్టుకు హాజరుపరిచారు.

# కంప్యూటింగ్ స్థాయి మెరుగుపరచండి



**మొదటి పేజీ తరువాయి**

పరికరాలు అనుసంధానం అయ్యి ఉన్నాయని, ఈ పరిస్థితుల్లో సంప్రదాయ భద్రతా వ్యవస్థలు సరిపోవని సాంకేతిక పరిజ్ఞానాన్ని నిరంతరం నవీనీకరించడం, సాఫ్ట్ వేర్‌ను మెరుగు పరచడం మరియు ప్రపంచ వ్యాప్తంగా ఎదురయ్యే అనేక సవాళ్ళను ఎదుర్కొనేదిశగా కంప్యూటింగ్ స్థాయిని మెరుగు పరచడం లాంటి వాటి మీద దృష్టి పెట్టాలని తెలిపారు.

21వ శతాబ్దంలో సాంకేతిక పరిజ్ఞానంలో చోటు చేసుకున్న మార్పులు, మానవ జీవితంలో అనేక రకాల మార్పులకు కారణం అయ్యాయన్న ఉపరాష్ట్రపతి, కృత్రిమ మేధస్సు (ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్) మరియు మెషిన్ లెర్నింగ్ లాంటి సమర్థవంతమైన అనువర్తనాలను ఈ సాంకేతికతలో కీలకమైనవి పేర్కొన్నారు. ప్రస్తుతకాలానికి సంబంధించిన అనేక క్లిష్టమైన సమస్యలను సాంకేతిక పరిజ్ఞానం అత్యంత సులభంగా పరిష్కరిస్తోందని తెలిపారు. పెద్దసంస్థల్లో కృత్రిమ పరిజ్ఞానం మరియు మెషిన్ లెర్నింగ్ వినియోగాన్ని ప్రస్తావించిన ఆయన, ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని చిన్న మరియు మధ్యతరహా సంస్థల్లో, చిన్న స్థాయి వ్యాపారాల్లో, కాలానుగుణమైనవ్యాపారాల్లో విరివిగా వినియోగించడం ద్వారా వ్యాపార ప్రక్రియను మరింత మెరుగు పరచవచ్చని తెలిపారు.

కటింగ్ ఎడ్జ్ టెక్నాలజీలో భారతదేశం ప్రపంచానికి మార్గనిర్దేశనం చేయాలని ఆకాంక్షించిన ఉపరాష్ట్రపతి ఇందు కోసం పరిశోధన మరియు అభివృద్ధిలో పెట్టుబడులు పెరగాలని తెలిపారు. భారతదేశం ఎగుమతులను పెంచాలని, త్వరలోనే ఈ విషయంలో భారతదేశం మరింత కీలకంగా ఎదుగుతుందని తెలిపారు. 2022-23 నాటినికిబారత ఆర్థిక వృద్ధి రేటు దాదాపు 4 లక్షల కోట్ల డాలర్లకు పెరిగే అవకాశం ఉందన్న ఉపరాష్ట్రపతి, ప్రజ జీవితాల్లో సాంకేతిక ఆవిష్కరణలు ప్రత్యక్షమైన, సానుకూల ప్రభావాన్ని కల్పించాలని, ఇందుకోసం మరిన్ని ఆవిష్కరణలు అవసరమని తెలిపారు. ఈ అభివృద్ధి సార్థకం కావాలంటే పేదరికం, ఆకలి, నిరక్షరాస్యత మరియుఅనారోగ్యాలు వంటి కీలక అభివృద్ధి సవాళ్ళను పరిష్కరించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

భారతదేశంలో సుమరారు 600 మిలియన్ల బారతీయులు 25 సంవత్సరాల కంటే తక్కువ వయసు గల యువకులని తెలిపిన ఉపరాష్ట్రపతి, జనాభా డివిడెండ్ మరియు వారి ఉత్సాహం, వేగవంతమైన ఆలోచనలతో భారత అభివృద్ధి ముఖ చిత్రాన్ని మార్చేందుకు కృషి చేయాలని తెలిపారు.



ఈ కార్యక్రమంలో నీతి ఆయోగ్ పాలకమండలి సభ్యులు, సిఆర్ రావ్ ఇనిస్టిట్యూట్ గవర్నింగ్ కౌన్సిల్ మెంబర్ డా. వి.కె.సరస్వత్, హైదరాబాద్ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ప్రొ. అప్పారావు పొదిలె, సి.ఆర్.రావు ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొ.డి.ఎన్.రెడ్డి, ఏ.ఆర్.సి.సి. ప్రాజెక్ట్ డైరక్టర్ ఎ. ఆనంద్, శాస్త్రవేత్తలు, అధ్యాపకులు మరియుపరిశోధక విద్యార్థులు పాల్గొన్నారు.

## మంత్రి పదవిపై నాకెలాంటి ఆశల్లేవ్ : భూమన



తిరుపతి: తనకు ఎమ్మెల్యే పదవే గొప్పదని.. ప్రజల రుణం తీర్చుకునేందుకు ఈ ఐదేళ్లు పనిచేస్తానని వైకాపా సీనియర్ నేత, తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. తిరుపతిలో నిర్వహించిన వైకాపా కార్యకర్తల ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో తాను పోటీ చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ ఐదేళ్లలో ప్రతి క్షణమూ తిరుపతి బాగుకోసమే పనిచేస్తానని చెప్పారు. తెదేపా బలంగా ఉన్న తిరుపతిలో ఘన విజయం సాధించటం చిన్న విషయం కాదని.. తిరుమల శ్రీవారికి ప్రతినిధిగా ఉండటం కంటే పెద్దపదవేమీ ఉండదన్నారు. మంత్రి పదవిపై తనకెలాంటి ఆశలు లేవని భూమన వ్యాఖ్యానించారు. తాను దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబసభ్యుడినని.. తనకు అంతకంటే గౌరవం ఇంకేమీ అక్కర్లేదన్నారు.



భీమునిపట్నం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ గా ఎంపికైన వై.వి.సుబ్బారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

## హరిరాజు జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే గణబాబు



ములగాడ: స్వర్గీయ కొత్తపల్లి శ్రీహరి రాజు జన్మదిన వేడుకల్లో పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు గురువారం స్థానిక 48 వ వార్డు పరిధిలో గల తెలుగుదేశం కార్యాలయంలో ఏర్పాటు చేసిన స్వర్గీయ శ్రీహరిరాజు 48వ జన్మదిన వేడుకల్లో ముందుగా శ్రీహరిరాజు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తూ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి శ్రీహరిరాజు ఎన్నో సేవలు అందించారని తెలుగు యువత అధ్యక్షులుగా ఈ ప్రాంతంలో యువకులను తెలుగు దేశానికి సేవలు అందించే విధంగా ముందుకు తీసుకుని వెళ్లారని ఆయన ప్రస్తుతం మన ముందు లేకపోవడం చాలా బాధాకర విషయం అని ఆయన అన్నారు అనంతరం ఎన్టీఆర్ బ్లడ్ బ్యాంకు ఆధ్వర్యంలో సుమారు 150 మంది తెలుగుదేశం కార్యకర్తలు అభిమానులు యువకులు రక్తదానం చేశారు దీంతోపాటు శ్రీహరిరాజు తల్లి అయినటువంటి కొత్తపల్లి ప్రభావతి ఆధ్వర్యంలో గణబాబు చేతులమీదుగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వార్డు అధ్యక్షులు వంశీ కిషోర్ యాదవ్ కోరాడ శ్రీను తెలుగుదేశం పార్టీ నాయకులు మూగి సూర్యనారాయణ తెలుగు యువత రామ్మోహన్ నాయుడు పొట్టి మూర్తి గల్లా చిన్న రేవల్ల సత్యనారాయణ ఉరుకుటి మురళి దున్న ప్రతాప్ పాసి చిన్న తదితరులు పాల్గొన్నారు

## రామానాయుడు హీరో కాకపోవచ్చు కానీ..

**ఫిలిం ఛాంబర్‌లో రామానాయుడు విగ్రహావిష్కరణ**

హైదరాబాద్: దివంగత నిర్మాత రామానాయుడు జయంతి నేడు. ఈ సందర్భంగా ఫిలిం ఛాంబర్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రామానాయుడు కుమారుడు సురేశ్‌బాబుతో పాటు ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు, రచయిత పరుచూరి గోపాల కృష్ణ, పరుచూరి వెంకటేశ్వరరావు, నిర్మాత అల్లు అరవింద్, నటులు గిరిబాబు, సత్యనారాయణ, విజయ్ చందర్, కోటా శ్రీనివాసరావు, నారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా రాఘవేంద్రరావు మాట్లాడుతూ.. రామానాయుడు ఫ్యాక్టరీ(నిర్మాణ సంస్థ) నుంచి చాలా మంది వచ్చారు. అందులో నేనూ ఒకడిని. ఆయన వద్ద అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేయడం ఎంతో గొప్ప అనుభూతి. ఆయన నిర్మాణ సంస్థను ప్రారంభించినప్పుడు తొలి సినిమాకు దర్శకత్వం వహించే అవకాశాన్ని నాకే ఇస్తానని చెప్పారు. కానీ కొన్ని కారణాల వల్ల కుదరలేదు. కానీ ఆయన కుమారుడు వెంకటేశ్ తొలి సినిమాను తెరకెక్కించే అవకాశం నాకే వచ్చింది. ఇది నా జీవతంలో మర్చిపోలేని విషయం. రామానాయుడు ఇప్పుడు లేకపోవడం ఇండస్ట్రీకి తీరని లోటు. రామానాయుడు కుమారులు ఆయన పేరును నిలబెడతారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను

పరుచూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. రామానాయుడు హీరో కాకపోవచ్చు. కానీ నిర్మాతల్లో ఆయనే హీరో. ఆయన సంస్థ నుంచి వచ్చిన సినిమాల్లో 45 చిత్రాలకు మేం కథలు రాశాం. ఆ సినిమాలన్నీ వంద రోజులు ఆడాయి. మరో రెండు రాస్తున్నాం. ఓ సంస్థ కోసం 50 సినిమాలు రాయడమంటే ఎవ్వరికీ సాధ్యమయ్యే పని కాదు.

రామానాయుడిని ఎప్పటికీ మర్చిపోలేం. ఆయన విగ్రహం ఇక్కడున్నప్పటికీ.. మా గుండెల్లో మాత్రం ఎప్పటికీ నిలిచిపోతారు

## నాట్య శాస్త్రమే..'కూచిపూడి'కి ప్రామాణికం..!



విశాఖపట్నం, : భరతముని 6 వేల శ్లోకాలు, 36 అధ్యాయాల 11 అంకాలలో లోరచించిన నాట్యశాస్త్రమే కూచిపూడి నాట్యానికి ప్రామాణికం అని కేంద్ర ప్రభుత్వ సంగీ నాటక అకాడెమీ సభ్యులు డాక్టర్ తాడేపల్లి సత్యనారాయణ శర్మ ఉద్ఘాటించారు. 'వసంతం-2019' పేరిట ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగంలో సాయి సురేఖ డ్యాన్స్ అకాడెమీ ఆధ్వర్యాన గత నాలుగు రోజులుగా ప్రొఫెసర్ వసంత్ కిరణ్ నిర్వహిస్తున్న కూచిపూడి అభ్యాసశాల(కార్యశాల)లో గురువారం ఆయన విశేష నైపుణ్య పాఠాలు(ఎక్స్‌పర్ట్ లెక్చర్ డెమో) నేర్పారు. అంతర్జాతీయ యవనికపై దేదీప్యమానంగా విరాజిల్లుతున్న కూచిపూడి నాట్య మూలాలు,గతం, వర్తమానం తదితర అంశాలను రేఖామాత్రంగా స్పృశిస్తూ.. 'కూచిపూడి నాట్యం నాడు-నేడు- ఒక శాస్త్రీయ ధృక్కోణం' అనే అంశంపై డాక్టర్ తాడేపల్లి అద్భుతమైన ప్రసంగం ఆద్యంతం కట్టిపడేసింది.కూచిపూడి నాట్యం ఒక నిర్దుష్టమైన నాట్య శాస్త్ర ప్రామాణికతను నూటికి నూరు శాతం చొప్పించి, ఒప్పించగలిగిన ప్రక్రియ ప్రపంచంలో ఇదొక్కటే అని సగర్వంగా ప్రకటించారు. నాట్యం నేర్చుకుంటే సభ్యత, సంస్కారం, సంస్కృతి, సంప్రదాయం, సంగీతం, భాష, ఉచ్ఛారణ అలవాటుపడతాయి. నాట్యం భోగవస్తువు కాదు. ఆత్మానందం కలిగించే ఒక దివ్యానుభూతి. వ్యస్త నృత్యాంశాలు, ఏకాంశాలు, బృందనృత్యాలు, యుగళ నర్తనాలుగా అభివృద్ధి చెందింది. కూచిపూడి అనే పేరుతో ఒక గ్రామం అందులో సంప్రదాయ భాగవతుల కుటుంబాలు, సంగీత పరంపర మిగతా ఏ నాట్య ప్రక్రియలో కనిపించదన్నారు. ప్రపంచీకరణ నేపథ్యంలో ఆహార్యంలో కూడా పాత్ర రూపాన్ని సంతరించుకొని ఆధునిక ప్రపంచంలో అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి భావితరాలకు నాట్యశాస్త్రంపై ఆసక్తి పెంపొందించడానికి అవలంభించాల్సిన విధానాలు పరిశోధనాత్మక విశ్లేషణలతో కూడిన తాడేపల్లి ప్రసంగధోరణి పండిత పామరజనరంజకంగా సాగింది. నవ్యత పేరుతో నాట్య స్వాభావిక సిద్ధాంతాన్ని కలుషితం చేయడం తగదని ఆయన కరాఖండిగా సూచించారు.

రెండు విభాగాలుగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో ద్వితీయార్థంలో డాక్టర్ వసంత్ కిరణ్, విజయనగరానికి చెందిన ఆకాశవాణి బి-గ్రేడ్ మృదంగ విద్వాంసుడు పి. సురేష్ కుమార్ వాద్య సహకారంతో నిర్వహించిన 'తాళ-లయ' విన్యాసాలతో కూడిన తర్ఫీదు ముచ్చటగొలిపింది. డాక్టర్ తాడేపల్లి నట్టువాంగం నిర్వహణలో అచ్చమైన గురుకుల పద్ధతిలో జరిగిన ఈ శిక్షణ తరగతి శాస్త్రీయ సంగీత, నాట్య కచేరీల మేళవింపుగా ఉద్ధండులు అలవోకగా చేసిన ఒక అద్భుతమైన 'జుగల్బందీ'ని తలపించింది. నాట్య నిధి ఇనిస్టిట్యూట్ ఆఫ్ పెర్‌ఫార్మింగ్ ఆర్ట్స్ వ్యవస్థాపక సంచాలకులు ప్రొఫెసర్ వసంత్ కిరణ్ చేతుల మీదుగా వసంతం-2019 సమన్వయకర్త సాయి సురేఖ నేతృత్వంలో డాక్టర్ తాడేపల్లి, మృదంగ విద్వాంసుడు సురేష్ కుమార్ లను నిర్వాహకుల తరపున జ్ఞాపికలు, దుశ్శాలువలతో సత్కరించారు.

## ఘనంగా చంద్ర రాజేశ్వరరావు జన్మదిన వేడుకలు



ములగాడ: స్వాతంత్ర్య సమరయోధుడు సాయుధ పోరాట యోధుడు, కమ్యూనిస్టు నాయకుడు చంద్ర రాజేశ్వరరావు ప్రజల సమస్యల పరిష్కారానికి ఎనలేని కృషి చేసిన మహోన్నత వ్యక్తి అని సీపీఐ జిల్లా కార్యదర్శి సత్య ఆంజనేయులు పేర్కొన్నారు చంద్ర రాజేశ్వరరావు105 జయంతిని సందర్భంగా మల్కాపురంలో సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయన చిత్ర పటానికి పూల మలాలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేశ్వరరావు తన సొంత ఆస్తులను దారాదత్తం చేసిన మహా మనిషిఅని ఆయన బడుగు బలహీన వర్గాల కోసం మానవ హక్కుల కోసం పోరాడిన యోధుడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో నగర కార్యవర్గ సభ్యులు గుడాల రాంబాబు బి సత్యానందం జి అప్పారావు అప్పలరెడ్డి జి జయ తదితరులు పాల్గొన్నారు.

## గ్రంధాలయంలో చిత్రలేఖనం ,క్విజ్ పోటీలు



అచ్యుతాపురం : స్థానిక గ్రంధాలయంలో విజ్ఞాన వేసవి శిక్షణా శిబిరంలో బాగంగా గ్రంధాలయాధికారి కోటేశ్వరరావు అధ్వర్యంలో గురువారం విద్యార్థులకు చిత్రలేఖనం ,క్విజ్,మ్యూజికల్ చైర్ పోటీలు నిర్వహించారు .ఈ పోటీలలో 80 మంది విద్యార్థిని ,విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఊస సన్యాశిరావు ,పైల శ్రీను ,భూలోకరాజు ,సురేష్ ,శివాజి తదితరులు పాల్గొన్నారు .

## సమ్మర్‌లో జోరందుకున్న స్కూప్స్ ఐస్క్రీమ్ల అమ్మకాలు




విశాఖపట్నం : వేసవికాలం వచ్చిందంటే చిన్నపిల్లల నుంచి పెద్దవాళ్ళ వరకు ఐస్ క్రీమ్ ను చూడగానే నోరూరిస్తుంది. అందులో పేరుగాంచిని స్కూప్స్ ఐస్ క్రీమ్స్ కోసం అందరూ ఎగబడి కొనుగోలు చేస్తారు. ముఖ్యంగా ప్రస్తుతం వేసవి కాలం కావడంతో అందరూ ఆసక్తి చూపిస్తున్నారు. వినియోగదారుల ఆసక్తిని దృష్టిలో ఉంచుకొని సూప్స్ ఐస్ క్రీమ్స్ యాజమాన్యం రకరకాల ఐస్క్రీమ్లను అందుబాటులోకి తీసుకొని వచ్చారు. యువత అభిరుచికి అనుగుణంగా రాష్ట్రంలో అనేక ఐస్క్రీమ్ పార్లర్లు, బ్రాండ్లు వున్నా ఎక్కువ మంది వినియోగదారులు సూప్స్ ఐస్క్రీమ్కే ప్రాధాన్యత ఇస్తూ కొనుగోలుకు ఎగబడుతున్నారు.

**రకరకాల ఐస్ క్రీమ్ అమ్మకాలు** : వినియోగదారుల అభిరుచులకు అనుగుణంగా రకరకాల ఐస్ క్రీమ్లు సూప్స్ ఐస్ క్రీమ్ కంపెనీ వారు అందుబాటులో ఉంచారు. ఇందులో కోన్స్, బార్స్, కప్స్, అరలీటరు, ఒక లీటరు, పెళ్ళిళ్ళకు విశేషాలకు నాలుగు లీటర్ల ప్యాక్లు రకరకాల రుచులతో అందిస్తున్నారు. సూప్స్ ఐస్ క్రీమ్లో రూ.7/-ల నుండి రూ.1000/-ల వరకు 60 రకాల ఐస్క్రీమ్లు ఉండడం విశేషం.

ఇందులో రకరకాల ఐస్క్రీమ్లను 100% ప్యూర్ వెజిటేరియన్ అయినటువంటి సూప్స్ కంపెనీ అందుబాటులోకి తెచ్చింది. ఇందులో వెనీల, స్ట్రాబెర్రీ గ్రీన్ పీసీ, బ్లాక్ కరెంట్, బటర్ స్కాచ్, చాక్లెట్, కార్మెల్ నట్స్, అంజూర్ బాదం, స్ట్రాబెర్రీ, మెల్లో జెల్లో, పైన చిక్కీ హనీమూన్ డిలైట్, బ్లాక్ ఫారెస్ట్, ఫ్రూట్ నింజా, కేసర్ పిస్తా, చాకోబార్, చాకో బ్రౌనీ, ఫ్రెష్ మాంగో ఐస్ క్రీమ్తో పాటుగా కేక్లో రెడ్ వెల్వెట్, గోల్డెన్ ఫాంటసీ, బ్లాక్ ఫారెస్ట్ మొదలగు రకాలు వున్నాయి.

**క్వాలిటీలో స్కూప్స్ ఐస్ క్రీమ్స్ మిన్న** : రాష్ట్రంలోని అన్ని ఐస్ క్రీమ్ పార్లర్ల కెల్లా స్కూప్స్ ఐస్ క్రీమ్ క్వాలిటీలో మిన్న అని అనేకమంది విద్యార్థులు పేర్కొంటున్నారు. సూప్స్ ఐస్ క్రీమ్స్ కొనుగోలు చెయ్యడం కోసం చిన్నారులు, విద్యార్థులు, యువత ప్రాధాన్యత ఇస్తున్నారు.

**జాతీయస్థాయిలో స్కూప్స్ కు బహుమతులు** : హైదరాబాద్లో ప్రారంభమైన సూప్స్ ఐస్ క్రీమ్ కు జాతీయ స్థాయిలో విస్తరించి అనేక బహుమతులు సాధించింది.

ఈ సూప్స్ ఐస్ క్రీమ్స్ బ్రాండ్ కి విశఖపట్నం జిల్లాకి శివ ఎంటర్ ప్రైజెస్‌వారు డిస్టిబ్యూటర్గా ఉన్నారు.

## తితిదే బోర్డుకు సుధామూర్తి రాజీనామా

బెంగళూరు: తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలిలో రాజీనామాల పర్వం కొనసాగుతోంది. తాజాగా బోర్డులో సభ్యులుగా ఉన్న ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ సుధామూర్తి ఆ పదవికి గురువారం రాజీనామా చేశారు. గతేడాది మే నెలలో రెండోసారి ఆమె బోర్డు సభ్యులుగా నియమితులయ్యారు. తొలిసారి పాలకమండలి పదవీ కాలం ముగియడంతో రెండోసారి ఆమెకు అవకాశం దక్కింది. అయితే, రాజీనామాకు గల కారణాలను మాత్రం ఆమె లేఖలో ప్రస్తావించలేదు.ఇప్పటికే తితిదే పాలక మండలికి పొట్లూరి రమేశ్ బాబు, చల్లా రామచంద్రారెడ్డి రాజీనామా చేయగా.. ఎస్వీబీసీ ఛానెల్‌కు ఛైర్మన్‌గా వ్యవహరించిన ప్రముఖ దర్శకుడు రాఘవేంద్రరావు సైతం బాధ్యతల నుంచి తప్పుకున్న సంగతి తెలిసిందే.

## ఉమ్మడి జిల్లా బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభం

మంచిర్యాల : బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంచిర్యాలజిల్లా కేంద్రంలో ఉమ్మడి జిల్లా స్థాయి బ్యాడ్మింటన్ పోటీలు బుధవారం అట్టహాసంగా మొదలయ్యాయి. అండర్-13, 15, 17, 19 విభాగాల్లో బాల బాలికలకు ఏర్పాటు చేసిన ఈ పోటీల్లో నాలుగు జిల్లాల నుంచి క్రీడాకారులు హాజరయ్యారు. విద్యార్థులను ప్రోత్సహించేలా ఏటా వివిధ రకాల క్రీడా పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# యంపీ ఎమ్వీవీకి అభినందనలు



విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రయివేట్ అన్ ఎయిడెడ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఎ. కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఇతర సభ్యులు విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులుగా గెలు పొందిన ఎం.వి.వి. సత్యనారాయణ ను కలిసి అభినందించడం జరిగింది. ప్రయివేట్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు మరొక్కసారి డిఎల్ఇడి పరీక్షకు హాజరయ్యే అవకాశం ఇప్పించ వలసినది గాను, అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి హామీ ఇచ్చిన విధంగా " అమ్మ ఒడి" పథకం ప్రయివేటు పాఠశాలల విద్యార్థులకు కూడా వర్తింప చేయాలని పార్ల మెంటు సభ్యుడు సత్యనారాయణకు వినతి పత్రం సమర్పించడం జరిగింది. పార్లమెంటు సభ్యుని కలిసిన బృందంలో సంఘం జిల్లా అధ్యక్షుడు ఎమ్.వి.రావు, కార్యదర్శి డా॥ యస్.శ్రీనివాసరావు, కోశాధికారి ఎమ్.వి.వి.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీలో సీబీఐ ప్రవేశానికి మళ్లీ అనుమతి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మరొక కీలకమైన నిర్ణయం తీసుకుంది. కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ)కి ఏపీ ప్రభుత్వం సాధారణ సమ్మతి (జనరల్ కన్సెంట్)ని పునరుద్ధరించింది. రాష్ట్రంలో సీబీఐ సోదాలు చేపట్టే అధికారాన్ని నిరాకరిస్తూ గతేడాది నవంబర్‌లో టీడీపీ ప్రభుత్వం జారీ చేసిన జోవో ను రద్దు చేస్తూ.. సీబీఐ ప్రవేశానికి వీలుగా సాధారణ సమ్మతిని పునరుద్ధరిస్తూ ఆదేశాలు జారీ చేసింది. తాజా జీవోతో రాష్ట్రంలోని కేసుల విచారణకు సీబీఐకి మార్గం సులభం కానుంది. ఇక మీదట ఆంధ్రప్రదేశ్‌లో సీబీఐ ఎప్పుడైనా దర్యాప్తు చేసుకునే అవకాశాలు ఉన్నాయి.

రాష్ట్రంలో సీబీఐ ప్రవేశానికి అనుమతి నిరాకరిస్తూ గతేడాది నవంబర్ 8న టీడీపీ ప్రభుత్వం జోవో జారీ చేసింది. ఐటీ, సీబీఐ దాడులతో టీడీపీ నేతలను ఇబ్బందులు పెడుతున్నారని కుంటి సాకులు చెబుతూ అనుమతి నిరాకరించారు. అంతకు ముందు ఇచ్చిన సమ్మతి నోటిఫికేషన్‌ను విత్ డ్రా చేసుకుంటూ ఉత్తర్వులు జారీ చేసింది. ఢిల్లీ మినహా మిగతా రాష్ట్రాల్లో సీబీఐ తన అధికారాలను వినియోగించుకోవాలంటే ఆయా రాష్ట్రాలు సాధారణ సమ్మతి తెలపాల్సి ఉంటుంది. అయితే అప్పటి టీడీపీ ప్రభుత్వం ఆ ఉత్తర్వులను రద్దు చేయడంలో రాష్ట్రంలో దాడులు, దర్యాప్తు చేసేందుకు సీబీఐ పరిధి రద్దు అయినట్టు పేర్కొంది. జనరల్ కన్సెంట్ లేకుంటే రాష్ట్రంలో పనిచేస్తున్న కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను విచారించడానికి కూడా సీబీఐకి అధికారం ఉండదు.

# భవిష్యత్ కార్యాచరణపై సమీక్ష

## ఇప్పుడేం చేద్దాం?

## పార్టీ నాయకులతో పవన్‌కల్యాణ్ భేటీ



అమరావతి: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ గురువారం ఆ పార్టీ నాయకులతో భేటీ అయ్యారు. గురువారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న ఆయన రోడ్డు మార్గంలో మంగళగిరిలోని పార్టీ కార్యాలయానికి వచ్చారు. అనంతరం వివిధ జిల్లాలకు చెందిన నాయకులతో భేటీ అయ్యారు. ఈ భేటీలో పవన్ సోదరుడు, నరసాపురం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి చవిచూసిన నాగబాబు కూడా పాల్గొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో జనసేన ఓటమి సహా, పలు అంశాలపై చర్చించినట్లు సమాచారం. అంతేకాకుండా పార్టీ భవిష్యత్ కార్యాచరణ.. ఎలాంటి మార్గాన్ని అనుసరించాలి? పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు, స్థానిక ఎన్నికల్లో పార్టీ విజయానికి అనుసరించాల్సిన వ్యూహాలపై నేతలతో పవన్ మాట్లాడినట్లు తెలుస్తోంది.

# మొక్కలు నాటి కాలుష్య రహితంగా విశాఖను తీర్చిదిద్దండి

## బిజెపి నేతలు



విశాఖ సిటీః భారతీయ జనతా పార్టీ మెడికల్ సెల్ విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వారోత్సవాల సందర్భంగా భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు. ముఖ్య అతిధిగా విచ్చేసిన విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కంభంపాటి హరిబాబు మరియు ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మొక్కలు నాటారు.

ఈ సందర్భంగా హరిబాబు ప్రసంగిస్తూ మొక్కలను పసిపిల్లలు వలె సాకాలని అన్నారు. హుద్‌హుద్ తుఫాన్ తరువాత విశాఖలో ప్రతివారు మొక్కలు నాటి విశాఖను కాలుష్యం బారి నుండి రక్షిస్తున్నారు అన్నారు.

అలాగే సౌర విద్యుచ్ఛక్తి ద్వారా అభివృద్ధి పథంలో పయనిస్తున్నారని అన్నారు. ఎమ్మెల్సీ మాధవ్ ప్రసంగిస్తూ మొక్కలు నాటి విశాఖను కాలుష్య రహితంగా తీర్చిదిద్దాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నగర అధ్యక్షుడు నాగేంద్ర, రాష్ట్ర మెడికల్ సెల్ కన్వీనర్ రూపాకుల రవికుమార్ నారాయణ రావు, సుహాసిని ఆనంద్, బుద్ధ లక్ష్మి నారాయణ, నగర ప్రధాన కార్యదర్శి రవీంద్ర రెడ్డి, కేశవకాంత్, గంట సత్య నారాయణ, రామ్‌కుమార్, శ్రీను, లలిత, చిరికి సత్యనారాయణ అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రాజెక్టులపై సమీక్షకు జగన్ కొత్త నిర్ణయం!

అమరావతి: రాష్ట్రంలోని ప్రాజెక్టులపై సమీక్షకు జిల్లాల వారీగా కమిటీలు ఏర్పాటు చేయాలని ఏపీ సీఎం జగన్ నిర్ణయించారు. జిల్లాలోని ముగ్గురేసి ఎమ్మెల్యేలు, ఇంజినీరింగ్ నిపుణులతో కమిటీ వేయాలని ఆయన సూచించారు. తాడేపల్లిలోని తన నివాసంలో జలవనరుల శాఖపై జగన్ నిర్వహించిన సమీక్ష సమావేశం ముగిసింది. ఈ సమావేశంలో కీలక అంశాలపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు.

### అవసరమైన చోట రివర్స్ టెండరింగ్‌కు..

ప్రాజెక్టుల్లో అంచనాలు పెంచినట్టు రుజువైతే రివర్స్ టెండరింగ్‌కు వెళ్లాలని జగన్ ఆదేశించారు. అంచనాలు పెరిగినట్టు భావిస్తున్న కొన్ని ప్రాజెక్టుల విషయంలో సమావేశంలో తీవ్రంగా చర్చ జరిగింది. అనంతపురం జిల్లాలోని భైరవానితిప్ప ప్రాజెక్టులో అంచనాలు రూ.863 కోట్లకు పెంచి పనులు చేస్తున్నారంటూ ఫిర్యాదులొచ్చిన నేపథ్యంలో దీనిపై ఎలాంటి చర్యలు తీసుకోవాల్సి ఉంటుందనే దానిపై జలవనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులతో సీఎం చర్చించారు. దీంతోపాటు అప్పర్ పెన్నా విషయంలోనూ ఇదేవిధంగా అంచనాలు పెంచారని సీఎం ప్రస్తావించారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులపై ఏర్పాటు చేసిన కమిటీలు వీటిపై సమీక్షించిన తర్వాత అవసరమైనచోట రివర్స్ టెండరింగ్‌కు వెళ్లే అవకాశాలను పరిశీలించాలని అధికారులను జగన్ ఆదేశించారు.

### పోలవరం డీజిల్ ఖర్చులకు రూ.50కోట్లు

మరోవైపు కొత్త ప్రాజెక్టులకు సంబంధించి అతి తక్కువ వ్యయంతో ఏయే ప్రాజెక్టులు పూర్తవుతాయనే అంశంపైనా ఆయన ప్రధానంగా చర్చించినట్లు తెలిసింది. అతి తక్కువ వ్యయంతో ప్రాజెక్టు డీపీఆర్ రూపొందించిన ఇంజినీర్లను సత్కరించి అవార్డులు ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి డీజిల్ ఖర్చుల కోసం కాంట్రాక్ట్ సంస్థకు రూ.50కోట్లు మంజూరు చేయాలని జగన్ ఆదేశించారు. ఏటా 2వేల నుంచి 3వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో కలుస్తున్నాయని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లగా.. దీనిపై ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదిత్యనాథ్ దాస్‌కు సీఎం సూచించినట్లు తెలిసింది.

# యానాం సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తా

## ప్రజలు, దేవుడి ఆశీస్సులే నాకు ప్రధానం
## రికార్డు స్థాయి అభివృద్ధి సాధిస్తా
## నిజాయితీతో పని చేస్తా

## రూ. 5కే మనభోజనం ప్రారంభం
## సీఎం జగన్ హామీలు అభినందనీయం
## జన్మదినోత్సవంలో మంత్రి మల్లాడి





యానాంః పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు 57వ జన్మదినోత్సవ వేడుకలను ప్రజల ఆనందోత్సాహాల మధ్య వేడుకగా జరిగింది. గురువారం ఉదయం స్థానిక బెజవాడ గార్డెన్స్‌లోని శ్రీ అగ్నికుల క్షత్రియ సంక్షేమ సేవా కల్యాణ మండపంలో మల్లాడి అభిమాన సంఘ, అగ్నికుల క్షత్రియ సేవా సంఘం సంయుక్తంగా నిర్వహించిన మంత్రి మల్లాడి జన్మదినోత్సవ వేడుకలలో వేలాది మంది ప్రజలు, అభిమానులు సమక్షంలో 57 కేజీల కేక్‌ను కట్ చేసి అభిమానులకు తినిపించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడారు. యానాం ప్రజలు, దైవం ఆశీస్సుల వలన నేను తలపెట్టిన ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతోందన్నారు. యానాం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఘన విజయం చేకూర్చారన్నారు. అప్పటినుండి యానాంలో అన్ని రంగాలలో రికార్డు స్థాయి అభివృద్ధికి నిరంతరం కృషి చేశానన్నారు. సంవత్సరంలో రెండు సార్లు నన్ను ప్రజలు శుభాకాంక్షలు చెప్పడానికి వచ్చినపుడు నేను చెప్పిన విధంగా చేసి ఓల్డేజ్‌హెూం నిర్వహణకు తమ వంతు దాతృత్వంతో 1 లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందన్నారు. నేడు మరల అదే విధంగా చేస్తుండడం మంచి పరిణామమని అన్నారు. వచ్చిన ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని యానాం సర్వతోముఖాభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చానన్నారు. మొన్న జరిగిన ఎన్నికల్లో ఏపీలో వైఎస్‌ఆర్ సీపీ ఎంఎల్ఏ 135, ఎంపీ 19 వస్తాయని ఎన్నికల ప్రచారంలో జోస్యం చెప్పానన్నారు. అదే నిజమైందన్నారు. ఏపీ ప్రభుత్వం ద్వారా యానాంకు సంబంధించిన 7 సమస్యలను ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి విజ్ఞప్తి చేయగా సంబంధిత అధికార్లకు వెంటనే చెప్పి 6 సమస్యలను పరిష్కరించారన్నారు. అలాగే తెలంగాణ సీఎం కేసీఆర్‌తో కలిసినపుడు డిఎంకె అధ్యక్షుడు స్టాలిన్‌తోపాటు నన్ను సీఎం జగన్ సత్కరించడం నాకు చాలా ఆనందం కలిగించిందన్నారు. నిజాయితీతో పని చేస్తే ఏదో ఒకనాడు గౌరవం దక్కుతుందన్నారు. మాజీ సీఎం వైఎస్‌ఆర్‌తో నాకు వున్న అనుబంధం, ఆయన యానాంకు చేసిన సేవలు మర్చిపోలేనివన్నారు. ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేయడమే కాకుండా నా ఏకైక లక్ష్యమన్నారు.



### చిత్తశుద్ధి, నిజాయితీతో పని చేస్తే ఏదైనా సాధ్యమే
### ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్

ఈ సభలో ముమ్మిడివరం ఎమ్మెల్యే పొన్నాడ వెంకట సతీష్ కుమార్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా 2సార్లు విజయం సాధించడానికి పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి కృష్ణారావు ఆశీస్సుల వలనే సాధ్యమైందన్నారు. ఆయన ప్రజా సంక్షేమానికి 16 గంటలు పని చేస్తుండడం నేటి నాయకులు సాధ్యం కాదన్నారు. చిత్తశుద్ధి, నిజాయితీతో పని చేస్తే ఏదైనా సాధ్యం కాకుండా ఎలా ఉండగలదన్నారు. సాధ్యం కాని పనులను సుసాధ్యం చేయడం కేవలం మల్లాడికే సాధ్యమన్నారు. ఆయన శిష్యుడిగా ఆయన అడుగుజాడలలో నడుస్తానన్నారు.

### 5 రూపాయలకే మన భోజనం ప్రారంభించిన మంత్రి మల్లాడి

ఈ సభలో పరిపాలనాధికారి శివరాజ్ మీనా, డా. శంకరరావు, పలువురు ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు. తొలుత యానాంలో వివిధ దేవాలయాలలో మంత్రి మల్లాడి కృష్ణారావు, సతీమణి ఉదయలక్ష్మిలు వేద పండితుల సమక్షంలో పూజలు నిర్వహించారు. అనంతరం కల్యాణ మండపం ఆవరణలో యానాం ఓల్డేజి హెూమ్ ద్వారా ఏర్పాటు చేసిన 5 రూపాయలకే మన భోజనం పథకాన్ని మంత్రి మల్లాడి కృష్ణారావు ప్రారంభించారు. ఐఎఫ్‌సిఐ న్యూఢిల్లీ వారి ద్వారా స్పాన్సర్ చేయబడిన మొబైల్ ఫుడ్ ట్రక్ ఎం.డి. డా. ఇ. శంకరరావు, పరిపాలనాధికారి శివరాజ్ మీనా, బ్యాంక్ చైర్మన్ బొమ్మన రాజ్‌కుమార్, పలువురు ప్రముఖులు సమక్షంలో పూజలు నిర్వహించి ప్రారంభించారు. వందలాదిమందికి మన భోజనం వడ్డించారు. యానాం పరిసర ప్రాంతాల ప్రజలకు ప్రతి రోజూ వెయ్యి మందికి ఈ సదుపాయం అందుబాటులోకి వస్తుందన్నారు.

తమిళనాడులో మాజీ సీఎం జయలలిత అమ్మ భోజనం, ఏపీలో మాజీ సీఎం చంద్రబాబు నాయుడు చేపట్టిన విధంగా యానాంలో తొలిసారిగా ఈ పథకాన్ని దాతల సహకారంతో చేపట్టడం పేదలకు మంచి అవకాశం కల్గుతోంది. ఈ కార్యక్రమానికి ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి పాల్గొన్నారు. మంత్రి మల్లాడిని కలిసి జన్మదిన శుభాకాంక్షలు చెప్పడానకి ప్రజలు వెల్లువలా తరలి వచ్చారు.





# విప్రోకు కొత్త వారసుడు

దిల్లీ: ప్రముఖ ఐటీ కంపెనీ విప్రోకు కొత్త వారసుడు రానున్నారు. ఆ కంపెనీ వ్యవస్థాపకులు.. ప్రస్తుతం కంపెనీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా ఉన్న అజీమ్ ప్రేమ్‌జీ ఈ ఏడాది జులై 30న పదవీ విరమణ చేయనున్నారు. రిటైర్మెంట్ తర్వాత కంపెనీలో నాన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా, వ్యవస్థాపక ఛైర్మన్ హోదాలో ఆయన కొనసాగనున్నారు. ఈ మేరకు ఆ కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ప్రస్తుతం కంపెనీలో చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్‌గా, బోర్డు మెంబర్‌గా ఉన్న ప్రేమ్‌జీ తనయుడు రిషద్ ప్రేమ్‌జీ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్‌గా నియమితులు కానున్నారు.

చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న అబిదాలీ జడ్ నీముచ్‌వాలా ఇకపై సీఈవో, మేనేజింగ్ డైరెక్టర్‌గా కొనసాగనున్నారు. జులై 31 నుంచి ఈ నియామకాలు అమల్లోకి రానున్నాయని, ఈ మేరకు వాటాదారుల ఆమోదం లభించిందని కంపెనీ తన ప్రకటనలో పేర్కొంది.






VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com